జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 87 విశాఖపట్నం | ఆదివారం 19 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# బిసి మంత్రం జపిస్తున్న ప్రధాన పార్టీలు

## బస్సు యాత్ర, కులగణనతో వైసీపీ దూకుడు.. బీసీల రక్షణకు టీడీపీ ప్రత్యేక చట్టం హామీ




అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు కాస్త సమయం ఉండగానే ప్రధాన పార్టీలన్నీ హామీలకు పదును పెడుతున్నారు. ఎన్నికలను ప్రభావితం చేయగలిగే ఓటు బ్యాంకుపై దృష్టి సారించాయి. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. ప్రధానంగా ఏపీలో బీసీలు అధికం. ఆ తర్వాత కాపులు, ఎస్సీ, ఎస్టీ, ఇతర సామాజిక వర్గాల వారు ఉన్నారు. అందుకు కులాల ఎజెండాగా ఇప్పటి నుంచే పావులు కదుతున్నాయి పార్టీలు.ప్రతి ఎన్నికల్లో బీసీల ఓట్లు అత్యంత ప్రభావం చూపిస్తున్నాయి. అంతెందుకు బీసీలు ఎక్కువగా మొగ్గు చూపిన పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని కూడా గత ఎన్నికల్లో స్పష్టం అయింది. దీంతో వచ్చే ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం కోసం ప్రధాన పార్టీలన్నీ బలహీన వర్గాల ఓట్లపై ఫోకస్ పెట్టాయి. ఈసారి ఆంధ్రప్రదేశ్లో కులాల వారీగా ఓట్లు చీలిపోవడం అనేది చాలాస్పష్టంగా కనిపిస్తుందంటున్నారు ఎక్స్‌ఫర్ట్స్. అందుకే సీట్ల కేటాయింపులో కూడా స్థానికంగా బలంగా ఉండే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు అన్ని పార్టీలు సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నాయి. గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రికార్డు స్థాయి సీట్లతో అధికారం చేజిక్కించుకుంది. ఇందుకోసం బలమైన కారణం పెద్ద ఎత్తున బీసీ ఓట్లతో పాటు ఇతర సామాజిక వర్గాల ఓట్లు కూడా పోల్ అవడమేనని తెలిసింది. అందుకే ఈసారి కూడా బీసీలను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలైన వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించాయి. రాష్ట్రంలో మొత్తం 139 బీసీ కులాలున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు వేస్తోంది. ఆయా కులాలకు ఎవరి హయాంలో ఏం జరిగిందనేది చెప్పుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి రెండు పార్టీలు.

(మిగతా 2లో..)

# రేపు ఆల్ తెలుగు ప్రజా పార్టీ అభ్యర్థుల ఎంపిక

## పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు...




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి):బహుజన రాజ్యం లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ "ఆల్ తెలుగు ప్రజా పార్టీ" జనరల్ బాడీ సమావేశం ఈ నెల 20 న శ్రీ వెలిదండ్ల హనుమంత రాయ గ్రంధాలయం, జిఎస్.రాజు రోడ్ గాంధీనగర్ విజయవాడలో ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి పూలే అంబేడ్కర్ ఆశయాల సాధనకు గత 4 సంవత్సరాల నుంచి పార్స్ లో పని చేస్తున్న సభ్యులందరికీ ఆహ్వానం పలికారు పార్స్ నేషనల్ కన్వీనర్,ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు కటికల శివ భాగ్యారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరిగే సమావేశంలో ఎంపీటీసీగా ,జడ్పిటిసిగా ,ఎంపీపీగా ,ఎమ్మెల్యేగా ,ఎంపీగా ,పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక మరియు పార్టీ పదవుల ఎంపిక సెలక్షన్ జరుగుతుందని తెలిపారు.పోటీ చేసే నాయకులు ,పార్టీ పదవులు కోరుకునే వారు ,వారి మద్దతుదారులతో పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.పార్టీ విధి విధానాలతో పాటు పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక ఆ సమావేశంలోనే చేయనున్నట్లు ఆయన తెలిపారు.







## ఆ బిల్లులను పునర్ పరిశీలించండి..

### తమిళనాడు అసెంబ్లీలో తీర్మానం



చెన్నై: తమిళనాడు అసెంబ్లీలో ఇవాళ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఆ తీర్మానాన్ని తీసుకువచ్చారు. గతంలో ఆమోదం పొందిన సుమారు 10 బిల్లలను పాస్ చేసే విధంగా రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి చర్యలు తీసుకోవాలని ఆ తీర్మానంలో సీఎం స్టాలిన్ కోరారు. ఎటువంటి కారణాలు లేకుండానే గవర్నర్ రవి తమ అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లులను తిప్పి పంపినట్లు స్టాలిన్ ఆరోపించారు. 2020, 2023లో రెండు బిల్లులకు ఆమోదం దక్కిందని, మరో ఆరు బిల్లులు గత ఏడాది పాస్ చేశామని, కానీ ఇంత వరకు గవర్నర్ ఆ బిల్లులకు ఓకే చెప్పలేదని స్టాలిన్ పేర్కొన్నారు.రాజ్యాంగంలోని 200వ ఆర్టికల్ ప్రకారం ఆ బిల్లులను మళ్లీ పాస్ చేశామని, తమిళనాడు అసెంబ్లీ రూల్ 143 ప్రకారం కూడా బిల్లులకు ఆమోదం దక్కిందని స్టాలిన్ అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను గవర్నర్ రవి అడ్డుకుంటున్నట్లు సీఎం స్టాలిన్ ఆరోపించారు. వ్యక్తిగత కారణాలతో గవర్నర్ తమ బిల్లులను వెనక్కి పంపారని, ఇది అప్రజాస్వామికమని సీఎం అన్నారు.నాన్ బీజేపీ రాష్ట్రాలను కేంద్రం కావాలనే టార్గెట్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకవేళ ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తిక చేసుకోవాలని, కానీ ఆ బిల్లులకు ఆమోదం ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. అసెంబ్లీని, ప్రజల్ని గవర్నర్ రవి అవమానిస్తున్నట్లు తెలిపారు.

# రైల్వే జోన్‌పై కేంద్రం మరో మోసం

## రూ.170 కోట్ల డిపిఆర్ ఆమోదించకుండా సౌత్ కోస్ట్ జోన్ నిర్మాణ పనులకు ఆర్డర్

### జివిఎల్ కపట ప్రకటనలపై పలువురు మండిపాటు




విశాఖ : ఎపికి ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని విభజన చట్టం సెక్షన్ 93, షెడ్యూల్ (8)లో స్పష్టంగా 2016లో పేర్కొని ఇప్పటి వరకూ నాన్చుతున్న కేంద్రంలోని బిజెపి సర్కారు తాజాగా మరో మోసానికి తెర తీసింది. రూ.10 కోట్ల రైల్వే బడ్జెట్ ఆర్డర్ కాపీని చూపిస్తూ రూ.170 కోట్లతో ఇక్కడ నుంచి పంపిన డిపిఆర్‌ను బుట్టదాఖలు చేయడం చూస్తే కేంద్రం అసలు బండారం ఇట్టే అర్థమవుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు జరిగిపోతున్నట్లు రోజుకో మోసపు ప్రకటనలతో ఢిల్లీ నుంచి విశాఖపట్నం వరకూ బిజెపి నేతలు తెగ హడావుడి చేస్తున్నా ఆచరణలో 2020లో కేంద్ర రైల్వే బోర్డుకు పంపిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డిపిఆర్) రూ.170 కోట్లను మాత్రం ఆమోదించడం లేదు. తాజాగా 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు విశాఖలో రైల్వే జోన్ వచ్చేస్తోందని, రూ.10 కోట్లు వరకూ రైల్వేజోన్ ప్రారంభ పనులకు ఒక నిర్మాణ ఏజెన్సీని ఏర్పాటు చేసుకొమ్మని తూర్పు కోస్తా రైల్వే అధికారులు (భువనేశ్వర్) నుంచి ఇచ్చిన ఒక ఆర్డర్ కాపీని మీడియాకు చూపిస్తున్నారు. 'జోన్ డిపిఆర్‌ను ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెట్టి ఇన్ని నాటకాలు దేనికి ? నిజంగా ఆయనకు చిత్తశుద్ధి ఉంటే రూ.170 కోట్ల డిపిఆర్‌ను రైల్వే బోర్డు వద్ద నుంచి సాధించాలి. రూ.10 కోట్ల ఆర్డర్ చూపించడం దేనికి ? ఆయనకూ, ఈ రూ.10 కోట్లకూ సంబంధమే లేదు' అంటూ తీవ్రస్థాయిలో పలువురు ధ్వజమెత్తుతున్నారు.


**రూ.10 కోట్ల ఆర్డర్ ఏమిటి ?**

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులను ప్రారంభించడం కోసం రైల్వే బోర్డు మంజూరు చేసిన రూ.10 కోట్లను వాడుకోవడానికి ఒక ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ కోసం తూర్పు కోస్తా రైల్వే అధికారులు ఈ ఏడాది నవంబర్ 22న ఒక ఆర్డర్ పంపించారు. అయితే దీన్ని వాడుకోవాలన్నా ఇండియన్ రైల్వే ప్రాజెక్టు అండ్ సర్వే (ఐఆర్‌పిఎన్) ఆమోదం తీసుకోవాల్సి ఉంది. అది కూడా ఇంకా జరగలేదు.

(మిగతా 2లో..)

## బద్రీనాథ్ ఆలయం మూసివేత..


### 15 క్వింటాళ్ల పూలతో ముస్తాబు




ఉత్తరాఖండ్ : రుద్రప్రయాగ్‌లోని బద్రీనాథ్ ధామ్‌ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. 15 క్వింటాళ్ల బంతి పూలతో అందంగా అలంకరించారు. మరోవైపు శీతాకాలాన్ని పురస్కరించుకొని బద్రీనాథ్ ఆలయాన్ని నేటి నుంచి మూసివేయనున్నారు. ఈ ఆలయాన్ని శనివారం నుంచి అధికారులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 3.33 గంటల తర్వాత నుంచి స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించరు. శీతాకాలం దృష్ట్యా తాత్కాలికంగా ఆలయాన్ని మూసివేస్తున్నట్లుగా దేవస్థానం మేనేజ్‌మెంట్ బోర్డు తెలిపింది. శీతాకాలంలో దాదాపు నాలుగు నెలలకి పైగా బద్రీనాథ్ ఆలయుం మంచుతో కప్పబడి ఉంటుంది. అందువల్ల భక్తులను అనుమతించరు. మళ్లీ మే నెలలో ఆలయాన్ని తిరిగి తెరుస్తారు.

# ఇంధన సామర్థ్య రంగం పెట్టుబడుల్లో ఏపీ ముందంజ

అమరావతి, :అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఏపీ దేశానికి మార్గనిర్దేశం చేస్తోంది. గత నాలుగేళ్లుగా అనేక రంగాల్లో పలు జాతీయస్థాయి అవార్డులను, గుర్తింపును దక్కించుకున్న ఆంధ్రప్రదేశ్.. కేంద్రప్రభుత్వ నిర్ణయాలను సైతం ప్రభావితం చేస్తోంది. దీనికి ప్రత్యక్ష నిదర్శనమే కేంద్ర విద్యుత్‌శాఖ ప్రవేశపెడుతున్న పరిశ్రమలకు వడ్డీ రాయితీ పథకం. దేశవ్యాప్తంగా పరిశ్రమల్లో ఇంధన సామర్థ్య కార్యక్రమాలను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా నూతన సాంకేతిక విధానాలను అవలంభించే పరిశ్రమలకు, అవి తీసుకున్న రుణాలపై చెల్లించే వడ్డీలో కొంత రాయితీగా ఇచ్చేందుకు కేంద్ర ఆర్థికశాఖ సహకారంతో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ)తో కలిసి కేంద్ర విద్యుత్‌శాఖ ఈ పథకాన్ని తీసుకొస్తోంది.ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.12 వేల కోట్లు కేటాయించారు. ఇందులో రూ.6 వేల కోట్లను విద్యుత్ పొదుపు చర్యలను అమలు చేసే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు కేటాయించింది. ఇటీవల హైదరాబాద్‌లో జాతీయ ఎనర్జీ ఎఫిషియెంట్ సమ్మిట్-2023 జరిగింది.. రెండేళ్ల కిందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ఆధారంగానే ఈ పథకానికి కేంద్రం రూపకల్పన చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇంధన సామ్యర్థరంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.ఇదిలా వుండగా దేశంలోనే తొలి ఇన్వెస్ట్‌మెంట్ బజార్‌ను విశాఖపట్నంలో నిర్వహించిన ఏపీ ఇంధన సామర్థ్య ప్రాజెక్టుల్లో రూ.430 కోట్ల పెట్టుబడులను సాధించింది. ఏపీని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాల్లోను ఈ తరహా సదస్సులు నిర్వహించగా మొత్తం రూ.2,500 కోట్ల పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం విశేషం. ఈ కార్యక్రమం విజయవంతం కావడం పారిశ్రామిక రంగానికి ప్రత్యేక వడ్డీ రాయితీ పథకాన్ని ప్రవేశపెట్టడానికి బీజం వేసింది. (మిగతా 2లో..)




## ఆర్బీఐ మాజీ గవర్నర్ ఎస్ వెంకటరమణన్ కన్నుమూత



న్యూఢిల్లీ: ఆర్బీఐ మాజీ గవర్నర్ ఎస్ వెంకటరమణన్ కన్నుమూశారు. ఆయన వయసు 92 ఏళ్లు. అనారోగ్యం కారణంగా ఆయన ఆదివారం ఉదయం ప్రాణాలు విడిచినట్లు కుటుంబీకులు వెల్లడించారు. ఆర్బీఐ 18వ గవర్నర్‌గా వెంకటరమణన్ బాధ్యతలు నిర్వర్తించారు. 1990 నుంచి 92 వరకు ఆయన ఆ పోస్టులో ఉన్నారు. కేంద్ర ఆర్థిక శాఖలో ఆయన 1985 నుంచి 1989 వరకు ఆర్థిక కార్యదర్శిగా కూడా చేశారు. ఆయనకు గిరిజా, సుధా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తమిళనాడు అసెంబ్లీలో ఇవాళ సీఎం స్టాలిన్ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గతంలో ఆమోదం పొందిన 10 బిల్లలను మళ్లీ పరిశీలించాలని గవర్నర్ రవిని కోరారు. ఎటువంటి కారణాలు వెల్లడించకుండానే గవర్నర్ తమ బిల్లులను వెనక్కి పంపినట్లు స్టాలిన్ ఆరోపించారు. అసెంబ్లీని, ప్రజల్ని గవర్నర్ రవి అవమానిస్తున్నట్లు తెలిపారు.



## బ్రహ్మంగారిమఠంలో అంగరంగ వైభవంగా కనుమ పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని శ్రీ కనుమ పోలేరమ్మ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు, శనివారం ఉదయం కుంబాభిషేకం మహోత్సవంలో సహాయ కమిషనర్ దేవాదాయశాఖ శంకర్ బాలాజీ, బ్రహ్మంగారి మఠం మేనేజర్ ఈశ్వరయ్య పూర్వపు మఠాధిపతి కుమారులు ఘనంగా పోలేరమ్మ అమ్మవారిని వీధుల గుండా ఊరేగిస్తూ అమ్మవారిని బ్రహ్మంగారిమఠం, కొత్తూరు, పాతూరు, కందిమల్లాయపల్లె, సోమిరెడ్డిపల్లి, గ్రామాలలో బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, బ్రహ్మంగారిమఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, బి.మఠం ఎస్సై విద్యాసాగర్ దంపతులు, కర్ణాటక మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి, అమ్మవారిని దర్శించుకున్నారు,

## పాఠశాల మౌలిక వసతుల కల్పన తదితర విషయా లపై త్వరితగతిన వివరాలు పంపించాలి: డీఈవో రేణుక




విజయవాడ నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధిపాఠ శాలలలో మౌళిక సదుపాయాలు సమగ్ర అభివృద్ధి కో సం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మాదిరిగా ఈ సం వత్సరం కూడా అన్ని పాఠశాలలలో మౌలికవసతులు ఇత్యాది వివరాలు త్వరితగతిన పూర్తి చేసి జిల్లాస్థా యి సమగ్ర నివేదికకు సిద్ధం చేయవలసినదిగా ఎన్టీఆ ర్ జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి సి.వి. రేణుక కో రారు. విజయవాడ కొత్తపేటలోని శ్రీ మద్ది సుబ్బారా వు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జరిగిన జిల్లా లోని మండల విద్యాశాఖాధికారులు, కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు, ఎం ఐ ఎస్ మరియు సిఆర్పీల స మావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎపిసి శ్రీ జీ మహేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో వనరుల కు సంబంధించి పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు గ్రామ కమిటీ చర్చించి తీర్మానం చేసుకొని త్వరితగతిన జిల్లాకు పంపవలసినదిగా కోరారు. ఈ ప్రణాళికలో ఉపాధ్యాయుల వివరాలు, మౌలిక సదు పాయాలు, పాఠశాల స్వల్ప మరమ్మతులు, గ్రాంట్లు, సిడబ్ల్యూఎస్ఎన్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల వి వరాలు, బడి బయట పిల్లలు వివరాలు కేజీబీవీ యూనిఫార్మ్, ట్రాన్స్పోర్టేషన్ తదితర అంశాలు త్వ రితగతిన పాఠశాలల నుండి సమాచారం సేకరించవ లసినదిగా అందరూ విద్యాశాఖ అధికారులను కోరా రు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష నుండి ఏఎల్ఎస్ సు ధాకర్, జి సి డి వో శాంతి, అసిస్టెంట్ సీఎంవోసదార తుల్లా, ఏఎస్ఓ అశోక్ మండల విద్యాశాఖ అధికారు ల రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరత్నం, ఎంఈఓ 2 సోమ శేఖర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: పోరుమామిళ్ల మండలం



రంగసముద్రం గ్రామ పంచాయతీలోని గిరి నగర్ గ్రామంలోని కొన్ని కుటుంబాల ఓటర్లను కలిసి 2024 లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చాక వచ్చే పథకాలను బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ అనే నినాదంతో ప్రజలకు చేరువ అవుతామని ప్రజలకు తెలియచేస్తున్న బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొజ్జ రోశన్న గారు మరియు పోరుమామిళ్ల మండల టిడిపి అధ్యక్షులు నగిరి భైరవ రంగసముద్రం ఇన్చార్జి సుబ్బారావు బొజ్జ రాజగోపాల్ బి చిన్నయ్య వల్తాటి దానం దాసరి పల్లె రమేష్ బి గోపన్న ముండ్లపాటి గురప్ప కమలాపురం ప్రభాకర్ బి కిషోర్ మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## రాఘనాథ స్వామి వారి ఆలయ భూములపై పట్టాలు ఇప్పించండి వినతిపత్రం అందించిన గొల్లపల్లి రైతులు

నూజివీడు, నవంబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి: గొల్లపల్లి గ్రామంలోని రాఘనాథ స్వామి వారి ఆలయ భూములను సాగు చేసుకుంటున్న చిన్న, సన్నకారు రైతులకు భూ హక్కు పట్టాలు ఇవ్వవలసినదిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి విన్నతిపత్రం శుక్రువారం విన్నతి పత్రం అందించినట్లు గొల్లపల్లి రైతులు చల్లారి రాఘవ, లెనిన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకర్లతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామంలోని రాఘనాథ స్వామి వారి 3600 ఎకరాల ఆలయ భూములను రైతులు సాగు చేసుకుంటున్నారని, ఆ భూముల్లో 1600 ఎకరాలు మాత్రమే కోర్టు కేసుల్లో ఉందని, మిగిలిన భూముల్లో ఎక్కువ శాతం చిన్న, సన్నకారు రైతులు ఉన్నారని, వారికి భూ హక్కు పట్టాలు ఇవ్వవలసినదిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి విన్నతిపత్రం అందించినట్లు తెలిపారు.

# బిసి మంత్రం జపిస్తున్న ప్రధాన పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించినట్లు రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకొస్తుంది. స్వయంగా సీఎం వైఎస్ జగన్ కూడా నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనార్టీ అంటూ తన స్పీచ్‌లను కొనసాగిస్తున్నారు. నగదు బదిలీ పథకం ద్వారా భారీగా బలహీన వర్గాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లక్షల కోట్ల నిధులు సాయం అందించినట్లు చెబుతున్నారు వైసీపీ నేతలు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 139 బీసీ కులాలున్నట్లు ప్రభుత్వం లెక్క వేసింది. బీసీలోని కులాలతో పాటు వాటి ఉప కులాలను కలిపి ఈ లెక్కగా చెబుతోంది.అయితే ఆయా కులాలకు సంబంధించి గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. మొత్తం 56 కార్పొరేషన్ల ద్వారా బీసీలను అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని చెబుతోంది. మరోవైపు సమగ్ర కులగణన ద్వారా బీసీలకు మేలు జరుగుతుందని కూడా చెబుతోంది వైసీపీ సర్కార్.ఇదిలావుంటే బీసీ జనాభా ఎంత శాతం ఉన్నదనేది నోటి మాటగానే తప్ప సరైన లెక్క లేదు. దీంతో సమగ్ర కులగణన ద్వారా బీసీ కులాలు, ఉపకులాల లెక్క తేలితే దాని ద్వారా మరింత సంక్షేమం అందించి బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీని కోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్‌ను ముందు పెట్టి కులగణన ప్రక్రియను కొనసాగిస్తోంది. బీసీలకు నామినేటెడ్ పదవులు, ఇతర పదవుల్లో కూడా బీసీలకు పెద్ద ఎత్తున అవకాశం ఇచ్చినట్లు చెప్పుకొస్తుంది. బీసీలను తెలుగుదేశం పార్టీ మోసం చేసిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇక సామాజిక సాధికార బస్సు యాత్రల్లో సైతం బీసీ మంత్రులు కీలక పాత్ర పోషిస్తున్నారు. బీసీలకు వైసీపీ హయాంలో ఎలాంటి మేలు జరిగిందనేది చెప్పుకొస్తున్నారు. వైసీపీ వాదన ఇలా ఉంటే, తెలుగు దేశం పార్టీ కూడా బీసీ మంత్రం మొదలుపెట్టింది. అసలు టీడీపీ వచ్చిన తర్వాతే బీసీలకు గుర్తింపు వచ్చిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు..మొదటి నుంచీ బీసీలంతా టీడీపీ వైపే ఉన్నారని చెప్పుకొస్తున్నారు. వైసీపీ బస్సు యాత్రలు, కులగణన కు పోటీగా బీసీ అఖిలపక్ష నేతలతో తెలుగుదేశం పార్టీ విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. బీసీ కులసంఘాల నేతలు కూడా సమావేశానికి హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగిపోయాయని, బీసీ కార్పొరేషన్ల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శిస్తున్నారు. మరోవైపు టీడీపీ అధికారంలోకి వస్తే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామనే అంశాన్ని కూడా మేనిఫెస్టోలో పొందుపరిచారు ఆ పార్టీ నేతలు.మొత్తానికి రెండు ప్రధాన పార్టీలు బీసీలపై ఫోకస్ పెట్టడంతో ఈసారి ఎవరివైపు బీసీలు మొగ్గు చూపుతారనే చర్చ జరుగుతుంది.

## వేడుకగా కొవ్వలి దంపతుల ప్రత్యేక పూజలు



నరసాపురం, నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :తన తల్లిదండ్రులు కొవ్వలి అయ్యన్ననాయుడు- కృష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అందించిన కోటి 50 లక్షల రూపాయల నిధులతో ఆధునీకరించిన స్థానిక తెలగా కళ్యాణమండపం ప్రారంభోత్సవ కార్యక్రమాలలో భాగంగా శనివారం కొవ్వలి రామ్మోహన్ నాయుడు- శిరీష దంపతులు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించారు. వేద పండితులు మంచిలి దుర్గాప్రసాద్ శర్మ శిష్య బృందం ఆధ్వర్యంలో ముందుగా గణపతి పూజ, సత్యనారాయణ స్వామి వ్రతం, శివపార్వతుల కళ్యాణం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం గణపతి హోమం కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు దంపతులతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని తీర్థ ప్రసాదాలు, తాంబూలాలు స్వీకరించారు. నరసాపురం నియోజకవర్గం లోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కాపు సామాజిక వర్గ నేతలు, పలువురు పట్టణ ప్రముఖులే కాక జిల్లాలోని పలు పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు తరలివచ్చి ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని కొవ్వలి రామ్మోహన్ నాయుడు దంపతులకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో హాజరై అయ్యప్ప భజన కార్యక్రమంలో పాల్గొని అల్పాహారం, భిక్ష స్వీకరించారు. డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కోటిపల్లి దొరయ్య, పప్పుల రామారావు, సంకు భాస్కర నాయుడు, నంద్యాల బాబు, భోగి రెడ్డి ముత్యం, గుగ్గిలపు సూర్యనారాయణ, ఆరేటి వేణు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## 24 గంటల కరెంట్ హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే పర్వతకి రుణపడి ఉంటాం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :గత పంచాయతీ ఎన్నికల హామీ మేరకు కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ కి గ్రామ ప్రజలు రుణపడి ఉంటామని సర్పంచ్ యార్లగడ్డ చంద్రలేఖ రాజా చౌదరి,వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,మండల వైయస్సార్సీపీ అధ్యక్షుడు అడపా పార్థసారథి అన్నారు.ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ చొరవతో ఆర్డిఎస్ పథకం ద్వారా ఏలేశ్వరం మండల ఎలక్ట్రికల్ ఏఈ పర్యవేక్షణలో గ్రామంలో నెలకొన్న వోల్టేజ్ సమస్యని పరిష్కరించి 24 గంటలు కరెంటుని సరఫరా చేయడానికి విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులకు శనివారం ఉదయం గ్రామ వైయస్సార్సీపీ శ్రేణులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో కరెంట్ సమస్యను గుర్తించి సీఎం జగన్ దృష్టికి తీసికెళ్లి పరిష్కరించిన ఎమ్మెల్యే పర్వతకి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. కొంతమంది నాయకులు మాత్రం ఎన్నికల టైంలో హామీలు ఇచ్చి మరిచిపోతారని కానీ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామానికి 24 గంటలు కరెంట్ అందించడానికి కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే పర్వత దేనని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొంతిరెడ్డి సూరిబాబు, నాయకులు వడ్డి శ్రీనివాస్,వడ్డి నాగదుర్గ,గొంతిరెడ్డి సతీష్,లైన్మెన్ వెంకటరత్నం,పంచాయతీ వార్డు సభ్యులు చెక్కా రాజు,గొంప అప్పారావు,నాయకులు అనిల్ కిరణ్,చెక్కా సత్తిబాబు,గ్రామ పెద్దలు దార్లంక కాటయ్య స్వామి,గాడు రాఘవ,చెవల పాపారావు,గుండుబెల్లి చక్రం, వీర్లపాటి నాని తదితరులు పాల్గొన్నారు.

## సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

### నీలం వినతి పత్రంపై సిఎం జగన్ హామీ



నూజివీడు, నవంబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నూజివీడు పర్యటనలో బస్సు యాత్ర నిర్వహించిన సందర్భంగా సహకార ఉద్యోగుల సమస్యలను శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు సహకారంతో వినతిపత్రం అందజేసినట్టు ఏపి ప్యాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘంనేత నీలం నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు నూజివీడులో నీలం శనివారం మాట్లాడుతూ సహకార ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సం.లకు పెంచాలని, ఆడిట్ రిపోర్ట్ లలో జీతాలను, అనామతు పద్దులో పెట్టడాన్ని నిలువరించాలని, 2019 తర్వాత నియమితులైన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలుపరచాలనే తమ వినతులు, డిమాండ్లు ఆమోదానికి ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ ఫైల్ వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి దగ్గర పెండింగ్లో వుండటంతో పలుమార్లు ఆయనను కలిసి సమస్యలు పరిష్కరించవలసిందిగా కోరామన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపామని, అక్కడ నుంచి అనుమతి వచ్చిన వెంటనే జారీ చేస్తామని చెప్తున్నారని తెలిపారు. హెచ్ఆర్ పాలసీ అమలు విషయం మూడేళ్లుగా పెండింగ్లో వుందని తెలియజేయగా, దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సహకార ఉద్యోగుల సమస్యలను తప్పకుండా పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని నీలం తెలిపారు. తన వ్యక్తిగత కార్యదర్శి భరత్ గుప్తాకు సమస్యలు క్షుణ్ణంగా వివరించమని ఆయన సూచించారన్నారు. సిఎం ఆఫీస్ లో ఫైలు పరిశీలించి, సమస్యలు పరిష్కరించే విషయం ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫీసు దృష్టికి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి తమకు భరోసా ఇచ్చారన్నారు. సహకార ఉద్యోగుల సమస్యలు తప్పక పరిష్కరించాలని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తన లెటర్ హెడ్ పై రాస్తూ సిఫార్సు చేయటంతో ముఖ్యమంత్రి మాట్లాడే సమయం కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావుకు ఏపి ప్యాక్స్ ఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ తరపున నీలం నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే జోన్‌పై కేంద్రం మరో మోసం

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకంటే డిపిఆర్‌లో భాగంగా రైల్వే జోన్ కోసం నిధులను వేరు చేయకూడదు. అంతేగాక రూ.170 కోట్లలో రూ.107 కోట్లు మాత్రమే డిపిఆర్‌లో చెప్పినట్లు సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కోసం వాడాల్సి ఉంది. మిగతా రూ.63 కోట్లు కొత్తగా ఏర్పాటైన రాయగడ డివిజన్ పనుల కోసం వెచ్చించాలి. కానీ అసలే లేదు.. కొసర బేరమా? అంటూ రైల్వే ఉన్నతాధికారులు వాపోతున్నారు. డిపిఆర్ గనుక ఆమోదం జరిగి ఉంటే రాయగడ పనులు జరిగి ఉండేవి. వాస్తవానికి రూ.10 కోట్లు మాత్రమే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనుల ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీకి ఆర్డరు వచ్చింది. జివిఎల్ ఈ శాంక్షన్ ఆర్డరును (ఆయనేదో సాధించినట్లు) చేత పట్టుకుని రైల్వే జోన్ పనులు మొదలైపోతున్నాయంటూ చెప్పడం హాస్యాస్పదమని, ఇది రైల్వేబోర్డు అంతర్గత బడ్జెట్ నిధులకు సంబంధించినదని రైల్వే ఇంజినీరింగ్ అధికారులు తాజాగా 'ప్రజాశక్తి' వద్ద ప్రస్తావించారు.

**ప్రధాని వచ్చినా దిక్కులేదు**

గత ఏడాది నవంబర్ 11న మోడీ విశాఖ వచ్చారు. ఆయన వెంట రైల్వే శాఖ మంత్రి ఆశ్వినీ వైష్ణవ్ కూడా ఉన్నారు. విశాఖలో కొన్ని రైల్వే అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. అయితే, అప్పటికే రైల్వే అధికారులు డిఆర్ఎం ఆఫీసు పక్కన వైర్‌లెస్ కాలనీలో నూతన రైల్వే జోన్ శిలాఫలకం సిద్ధం చేసినా అక్కడకు మాత్రం వీరు వెళ్లలేదు. ఏదేమైనా రైల్వే జోన్‌పై ఇన్ని నాటకాలా ? అంటూ ఈ ప్రాంత ప్రజలు మోడీ సర్కారుపై మండిపడుతున్నారు.

## ఇంధన సామర్థ్య రంగం పెట్టుబడుల్లో ఏపీ ముందంజ

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ఏపీ ఇంధనశాఖ కూడా రెండేళ్ల కిందట వడ్డీ రాయితీ కోరుతూ ప్రతిపాదనల లేఖ రాసింది. కాగా జి-20 సమ్మిట్‌లో ప్రపంచదేశాల నేతలు ఆశించిన నేపథ్యంలో దేశంలో 2050 నాటికి కర్బన ఉద్గారాలు లేకుండా చేయాలనే లక్ష్యానికి ఈ పథకం దోహదపడనుంది. 2021-22లో బీఈఈ చర్యలతో 27.75 ఎంటీవోఈ ఇంధనం ఆదా అయింది. 130.21 బిలియన్ యూనిట్ల విద్యుత్ పొదుపు చేయడం జరిగింది.. 175.22 మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించగలిగారు. అలాగే పెర్ఫార్మ్, అచీవ్ అండ్ ట్రేడ్ (పాట్) పథకం ద్వారా ఈ ఏడాది మార్చి నాటికే 13 రంగాల్లో సుమారు 26 ఎంటీవోఈ ఇంధనాన్ని ఆదా చేయడమేగాక 70 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించడం జరిగింది. హైదరాబాద్ సమ్మిట్‌లో ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఏపీలో వివిధ రంగాల్లో ఇంధన సామర్థ్య చర్యలు, ప్రభుత్వ ప్రోత్సాహంపై నివేదిక సమర్పించడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎస్సీ సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలి.

### చీరాల ఎమ్మెల్యే కరణం బల రామ్ కు బిజెపి నేతల వినతి



చీరాల, నవంబర్ 18, ప్రజా పాలన : కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న 27 సంక్షేమ పథకాల ను, రాష్ట్రంలో పునరుద్ధరించి, అమలు చేయాలని, అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో, ప్రభు త్వం దృష్టికి ఈ విషయాన్ని తీ సుకువెళ్లి సహకారం అందజే యాలని, ఎమ్మెల్యే బలరామ్ కు, బిజెపి చీరాలనేతలు విజ్ఞప్తి చేశారు.భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చా చీరాల వారి ఆధ్వ ర్యంలో, రాష్ట్ర పార్టీ పిలుపు మే రకు, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తిని కలసి,బిజెపి నేతలు వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా బిజె పి నేతలు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ఎస్సీలకు అందజే స్తున్న, 27 ప్రభుత్వ పథకాల ను, రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యని కారణంగా,ఈ రాష్ట్రం లో యస్సీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ శీతా కాల సమావేశాలలో, కేంద్ర ప్ర భుత్వం అమలు చేస్తున్న 27 పథకాలను,ఈ రాష్ట్రంలో పున రుద్ధరించి, అమలు చేయాలని, ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లాలని, ఎమ్మెల్యే బలరామ్ ని కోరారు. కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ చీరాల అసెంబ్లీ కన్వీనర్ అరవ పల్లి కుమార్, యస్సీమోర్చా బాపట్ల పార్లమెంటు మాజీ క న్వీనర్ మేడికొండ భరణీరావు, జిల్లాయస్సీమోర్చా మాజీ ఉపా ధ్యక్షులు కాకుమాను సుబ్బా రావు, పట్టణ అధ్యక్షులు శంక రశెట్టి నాగేశ్వరరావు, యువ మోర్చా జిల్లా నాయకులు మ నోహర్ రెడ్డి, జిల్లా యువమో ర్చా అధ్యక్షులు నాసిన మణి, జిల్లా కార్యదర్శి తడవర్తి చంద్ర, మువ్వల శ్రీ రామచంద్రరావు, బీజేపీ నియోజకవర్గ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజానికి కొవ్వలి సేవలు ఎనలేనివి: మంత్రి కొట్టు సత్యనారాయణ



నరసాపురం, నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ ను స్థాపించి సమాజంలోని అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు అభినందనీయుడని నరసాపురం నియోజకవర్గంలో కాపుల అభ్యున్నతి కోసం కొవ్వలి కృషి ఎనలేనిదని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తన తల్లిదండ్రులైన కొవ్వలి అయ్యన్న నాయుడు, కృష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అందించిన కోటిన్నర రూపాయల నిధులతో ఆధునికరించిన స్థానిక తెలగా కళ్యాణ మండపాన్ని శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజుతో కలిసి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్య నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నారైగా సంపాదించిన తన కష్టార్జితాన్ని సమాజహితం కోసం ఖర్చు చేస్తున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు సేవలు ఎనలేనివని అన్నారు. గన్నాబత్తుల పెదతాత– తులసమ్మ దంపతుల దాతృత్వంతో గతంలో నిర్మించిన తెలగా కళ్యాణ మండపం అభివృద్ధి కొరకు తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కోటిన్నర రూపాయల విరాళం అందించి జిల్లాలోనే కాపులకు అధునాతన కళ్యాణ మండపాన్ని తీర్చిదిద్దిన కొవ్వలి రామ్మోహన్ నాయుడు, శిరీష దంపతులను అభినందిస్తున్నానని ఆయన అన్నారు. అన్ని పార్టీలకు చెందిన కాపు సామాజికవర్గ నాయకులు, కాపు ప్రముఖులు ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దీనికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, అన్ని పార్టీలకు చెందిన కాపు నాయకులకు, కళ్యాణ మండప అభివృద్ధి కమిటీ సభ్యులకు అందరికీ తన అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. ముందుగా మంత్రి కొట్టు సత్యనారాయణకు కొవ్వలి రామ్మోహన్ నాయుడు, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, కోటిపల్లి వెంకటేశ్వర రావు, పప్పుల రామారావు, పోలిశెట్టి సూరిబాబు, చాగంటి సత్యనారాయణ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొట్టు వెంట ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మునిసిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, బర్రె జయరాజు, చిట్టూరి కృష్ణ, వైకేఎస్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి జన్మదిన వేడుకలు



పల్నాడు జిల్లా . నరసరావుపేట. నవంబర్ 18( ప్రజా పాలన ప్రతినిధి.): పలనాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి జన్మదిన సందర్భంగా పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం కలెక్టర్ జన్మదిన సందర్భంగా వేలాదిమంది అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పడి న తరువాత మొదటి కలెక్టర్గా శివశంకర్ లోతేటి వచ్చారని అన్నారు జిల్లాలో మంచి పేరు తెచ్చుకొని మనసున్న కలెక్టర్గా పేరు తెచ్చుకున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ప్రెస్ క్లబ్ నరసరావుపేట గౌరాధ్యక్షులు టీవీ9 ప్రసాద్, ఎన్ డి సూర్య బండి శివ, 10 టీవీ అప్పారావు , వార్త జగన్ మోహన్ రెడ్డి , అధ్యక్షులు సాక్షి రమణారెడ్డి , సెక్రెటరీ ఐ న్యూస్ నాగరాజు, జాయింట్ సెక్రెటరీ నందిగం సుధీర్ బాబు, ట్రెజరర్ శివ మరియు సాక్షి సుంకిరెడ్డి , క్యాపిటల్ వాయిస్ ఆలీ, మీడియా మిత్ర రమేష్ , ప్రజాశక్తి బుచ్చిబాబు , సివిఆర్ అంజి, నాగరాజు పల్నాడు ఆఫ్టే డే ట్స్ గాంధీ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## టీమిండియా కు ఆల్ ద బెస్ట్ చెప్పిన సాయి రవీంద్ర స్కూల్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 18 : భారత దేశంలో ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్లో దూసుకు పోతున్న టీం ఇండియా ఆటగాళ్లను చూస్తుంటే ముచ్చట వేస్తుంది కింగ్ కోహ్లీ వన్డేల్లో 50 సెంచరీలు సాధించి అరుదైన ఘనతను తన సొంతం చేసుకుని అదేవిధంగా ఆలస్యంగా బరిలోకి దిగిన మహమ్మద్ సమీ కూడా వికెట్లతో విరా విహారం చేసి విజయాన్ని చేరవేస్తున్నాడు ఆల్రౌండర్ ప్రతిభను కొనసాగిస్తున్న రవీంద్ర జడేజా ఇంకా చెప్పుకోదగ్గ ప్లేయర్స్ చాలామంది ఉండనే ఉన్నారు ఇంతటి బాధ్యతని తన భుజాలపై మోస్తున్న కెప్టెన్ రోహిత్ శర్మ కోసం ఎంత చెప్పినా తక్కువే అటు బౌలింగ్ బ్యాటింగ్ ఫీల్డింగ్ దేనిలోనూ మనవాళ్ళు తక్కువ కాదు అని వీర విహారం చేస్తున్న టీమ్ ఇండియా జట్టు రేపు జరగబోవు వరల్డ్ కప్ -2023 లో విజయం సాధించాలి అని ఆకాంశిస్తూ సాయి రవీంద్ర స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీ ని స్కూల్ కరెస్పాండంట్ భోగేల క్రిష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రసి సతీష్ ప్రారంభించగా.. విద్యార్థులు టీం ఇండియా విజయం సాధించాలి అని,భారతదేశ%శీ% ప్రపంచ దేశాలు లో కీర్తిని సాధించాలి అని కోరుకుంటూ నినాదాలు చేశారు..ఈ కార్యక్రమంలో క్రికెటర్ వాండ్రసి భాస్కర్, టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత

### ఎంపీపీ డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 18 :ఆనందపురం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యిస్తున్నామని ఎంపీపీ డాక్టర్ మజ్జి శ రదా ప్రియాంక పేర్కొన్నారు శనివారం అనందపురం మండలం కణమాం గ్రామపంచాయతీ గోరింట, ఎర్రవాని పాలెం లో పది లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ ఆబోతు అప్పల రాము ఆధ్వర్యంలో ఆమె శంకుస్థాపన చేశారుభీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అన్ని పంచాయతీల్లో వారీగా దసలవారీగా మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ మేరకు గోరింటాకు 5 లక్షలలు, ఎర్రవాని పాలెం లో ఐదు లక్షలు రూపాయలతోకాలువలు ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారుకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆబోతు అప్పల రాము,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు సీనియర్ నాయకులు కాకర్లపూడి శ్రీకాంత్ రాజు ఎం పి టి సి గొలగాని కృష్ణ,మాజీ సర్పంచ్లు వై కాన్నరావు,సియాద్రి పరదేశి,వైస్ ప్రెసడెంట్ బంక సూరిబాబువార్డ్ మెంబర్లు కోరాడ మంగ, పిల్లా ఎర్ని కుమారి, బోడ్డి సత్తిబాబు, బొద్దపు అప్పలనాయుడు, ద్వారపూడి రాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపాటి భరోసా.... విద్యార్థిని విద్యార్థులకు ఒక వరం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి.): నల్లపాటి భరోసా పేరుతో నల్లపాటి ట్రస్ట్ వ్యవస్థాపకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెండు రోజుల జాబ్ మేళా కార్యక్రమం రెండవ రోజు కూడా విజయవంతంగా పూర్తిచేసుకుంది.. నల్లపాటి భరోసా పూర్తి స్థాయిలో నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ జాబ్ మేళా నందు ప్రముఖ కంపెనీలు పాల్గొని కంపెనీ ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 1600 కి పైగా నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూ కొరకు పేర్లు నమోదు చేసుకున్నారు.అందులో 700 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూ లో పాల్గొనడం జరిగింది .అందులో 200 మంది అభ్యర్ధులను వారి వారి సమర్థతలు,అర్హతలు బట్టి కంపెనీ ప్రతినిధులు ముందస్తు జాబితా రూపొందించుకున్నారు.ఈ క్రమంలో కంపెనీ ప్రతినిధులు నిర్ణయించుకున్న అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు .ఇదే క్రమంలో యువత భవిష్యత్తు కై నల్లపాటి భరోసా పేరున నల్లపాటి ట్రస్ట్ ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమానికి విచ్చేసిన కంపెనీ ప్రతినిధులను నల్లపాటి రామచంద్ర ప్రసాద్ సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు..

## అంగ రంగ వైభవంగా పలనాడు జిల్లా కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు...: అట్లూరి విజయ్ కుమార్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి): స్థానిక నరసరావుపేట లోని మున్సిపల్ గెస్ట్ హౌస్ లో పలనాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ లోతేటి శివశంకర్ పుట్టినరోజు వేడుకలు అట్లూరి విజయ్ కుమార్ అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు భారత జాతీయ దళిత క్రైస్తవ ఫోరం ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదల పాలిటి పెన్నిధి సేవా తత్పురుషుడు ప్రజల శ్రేయస్సు ఆయన పరమావధిగా ఏర్పరచుకొని కులాలకి మతాలకి అతీతంగా పేదలను ఆదుకుంటూ నిత్యం ప్రజా సేవలోనే అంకితం కాబడిన గొప్ప మహోన్నతమైనటువంటి ఐఏఎస్ అధికారి అయిన పలనాడు జిల్లా ఏర్పడి మొట్టమొదటి కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి పేద ప్రజల మనలను పొందుతూ ఉన్న గౌరవ కలెక్టర్ లోతేటి శివ శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ గౌరవ కలెక్టర్ ఎలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తూ నరసరావుపేట ప్రకాష్ నగర్ లో నుండి మున్సిపల్ గెస్ట్ హౌస్ దాకా భారీ ర్యాలీగా బయలుదేరి గెస్ట్ హౌస్ లో భారీ కేక్ కట్ చేసి పూలమాలలు బొకేలిచ్చి వారిని గౌరవించడం జరిగిందని అట్లూరి విజయ్ కుమార్ అన్నారు. దళితుల పట్ల మాత్రమే కాదు అన్ని సామాజిక వర్గాలతో కలిసి మనసి వెళ్లి ఎంతో అభిమానాన్ని చాటుకున్న శివశంకర్ మాట్లాడుతూ నా మీద ఎంత ప్రేమానురాగాలు చూపించి నా జన్మదిన వేడుకలు జరిపించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ భారత జాతీయ దళిత క్రైస్తవ ఫోరం అధ్యక్షులు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నాను పేదవారికి సహకరించే విషయంలో నేను ఎప్పుడూ వెనకాడనని ప్రజా సేవే లక్ష్యంగా పెట్టుకొని పేదవారి కష్టాలను తీర్చటానికి నేనెప్పుడూ ముందుంటానని నాకు పుట్టినరోజు వేడుకలు రంగ రంగ వైభవంగా చేసిన ప్రతి ఒక్కరికి మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నాము. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మొనరిటింగ్ కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాది మల్లెల అశోక్, సుబ్బారావు, కట్ట పోగు మరిదాసు, సుధారాణి, శ్రీనివాసు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మీరయ్య, రెవ్: ఘంటసాల ధర్మారావు, రేవ్: జల్ది మోజే కాల్వ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## బొంతా మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి జవహర్



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా ఇటీవల వైసీపీ అరాచకాలకు బలైపోయిన కొవ్వూరు నియోజకవర్గం దొమ్మేరు గ్రామానికి చెందిన దళిత యువకుడు బొంతా మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు శ్రీ కె.ఎస్ జవహర్, మరియు గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు మరియు దొమ్మేరు గ్రామ యువత తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా జవహర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం మహేంద్ర కుటుంబానికి యాభై లక్షల నష్ట పరిహారం అందిజేయాలని అలాగే సిఐడి ఎంక్వైరీ వేస్తాం అని చెప్పిన ప్రభుత్వం ఒక్క మహేంద్ర కుటుంబ విషయంలోనే కాకుండా గతంలో మరణించిన దళిత కుటుంబాలు అందరి విషయంలోనూ సిఐడి ఎంక్వయిరీ వెయ్యాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఆ కుటుంబానికి అలాగే దళిత కుటుంబాలు అందరికీ అండగా ఉంటుందని జవహర్ భరోసానిచ్చారు.

## బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం: ఆర్డీవో



ప్రజా పాలన,తిరువూరు, ప్రతినిధి : తిరువూరు మండలం ముష్టికుంట గ్రామంలో మానసిక రోగిపై కొందరు ఆమెను గర్భవతిని చేశారని, అక్టోబర్ 31 వ తారీఖున ఎస్ఐ కేసు నమోదు చేసి ముద్దాయిలను జైలుకు పంపించడం జరిగిందని తిరువూరు ఆర్డీఓ కె.మాధవి శనివారం అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు బరిగల కోటేష్ ఇచ్చిన ఫిర్యాదు లో బాధ్యతరాలకి పూర్తిగా న్యాయం జరగలేదని రిపోర్టు ఇచ్చారని,దీనిపై ఎస్పి దగ్గర నుండి కేసు ఫైలు తెప్పించి పూర్తిగా విచారణ చేపట్టి బాధితురాలికి అన్ని విధాల న్యాయం జరిగేలా ప్రభుత్వం నుండి బాధితురాలికి రావలసిన సహాయం అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఎవరైతే ఆమెపై అఘాయిత్యం చేశారో వారికి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





వత్సవాయి నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధిమక్క పేట గ్రామంలో శ్రీబాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద రోడ్డు ప్రమాదంలో గుడేటి జయప్రకాష్ వయసు 19 సంవత్సరాలు తండ్రి పేరు గురుమూర్తి అను వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా అతివేగంగా అజాగ్రత్తగా వాహనం నడిపినటువంటి లారీ డ్రైవర్ సదరు జయప్రకాష్ ని ఎదురుగా వచ్చి రాంగ్ రూట్లో గుద్దగా ప్రకాష్ అక్కడికక్కడే మరణించినారు. కేసు విచారణ చేపట్టిన వత్సవాయి పోలీసులు

## బద్వేల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఎల్ఈడి స్క్రీన్ లలో వరల్డ్ కప్ లైవ్ టెలికాస్ట్.



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి ం క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ను పెద్ద ఎల్ఈడి స్క్రీన్ లలో బద్వేల్ ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశామని రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి బంగారు సీనయ్యలు పేర్కొన్నారు.. శనివారం సాయంత్రం వారి నివాస గృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీమిండియా ఆస్ట్రేలియా మధ్య జరగబోయే క్రికెట్ మ్యాచ్ ను అందరూ చూసే విధంగా ఎల్ఈడి పై లైవ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా,కల్లూరి రమణారెడ్డి, మరియుఆల్ చైర్మన్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు వాటి ఇన్చార్జిలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్స్ ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు

## రేషన్ షాపులో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఉండాలి: భాజపా నాయకులు తొర్లికొండ సీతారామయ్య



నందిగామ నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి నియో జకవర్గం భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కేంద్ర గవర్నమెంటు బియ్యానికి రాష్ట్రము యొక్క బొమ్మలు వేసుకుంటున్నారు ప్రధానమంత్రి ఫోటో వ్యాన్ మీద రేషన్ షాపులో పెట్టాలని వారు డిమాండ్ చేశా రు బియ్యాన్ని కేజీకి 34 రూపాయలు కేంద్రం ఇస్తుం దని బియ్యం వ్యాన్ కి60/కేంద్రం ఇచ్చిందని తెలియ పరచి రెండవ తారీకు లోపు గవర్నమెంట్ స్పందించి మోడీ స్టిక్కర్లు వేయాలని లేదా దీనిపై ఉదృతం చేసి మేమే స్టిక్కర్లు వేస్తామని ఆర్డిఓకి మెమోరడం ఇచ్చా రు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


ఆదివారం 19, నవంబరు 2023

# మోదీ సర్కార్‌కు గడ్డు రోజులు

ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ ఆ ఐదు రాష్ట్రాలు. నవంబర్ 7- 30 తేదీల మధ్య పోలింగ్ జరగనున్నది. భారతదేశంలో ఎన్నికలు అమిత ఆసక్తికరంగా పరిణమిస్తున్నాయి. సాధారణంగా అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తుంటారుబీ ఆ పార్టీ నాయకుడు అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తాడుబీ మొత్తం నియోజకవర్గాలలో అత్యధిక స్థానాలను (సొంతంగా గానీ, మిత్రపక్షాలతో కలిసిగానీ) గెలుచుకున్న పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ క్రమాన్ని అంతటినీ బీజేపీ తలకిందులు చేసింది. సదా మొండి పట్టుదలతో వ్యవహరించే ఆ పార్టీ నాయకుడు నరేంద్ర మోదీ పుణ్యమే అది. నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు డజన్ మందికి పైగా కేంద్ర మంత్రులు, పలువురు ఎంపీలు పోటీ చేస్తున్నారు. నిజానికి వారిలో ఏ ఒక్కరికీ అసెంబ్లీ గోదాలో దిగడం ఇష్టం లేదు. అయితే మోదీ మాటను జవదాటలేరు కదా. ప్రస్తుత ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి నియోజకవర్గంలోను నరేంద్ర మోదీయే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి! మోదీ పేరు మీదే ఓట్లను అభ్యర్థించాలని సమస్త అభ్యర్థులకు ఆదేశాలు జారీ అయ్యాయి. అలాగే మోదీ సైతం తాను పాల్గొనే ప్రచార సభలలో తమ పార్టీకి వేసే ఓటు తనకు వేసే ఓటు అవుతుందని, అలా తనకు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలబడాలని, పాలనలో మరింత సమర్థంగా వ్యవహరించేందుకు తోడ్పడాలని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. ఏ ఒక్క రాష్ట్రంలోనూ, ఏ వ్యక్తినీ పార్టీ నాయకుడుగా లేదా సంభావ్య ముఖ్యమంత్రిగా బీజేపీ ప్రతిపాదించలేదు. మధ్యప్రదేశ్ ప్ర?స్తుత ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం ఇందుకు మినహాయింపు కాదు. రాజస్థాన్‌లో వసుంధరా రాజే, ఛత్తీస్‌గఢ్‌లో రమణ్ సింగ్ ప్రజలకు బాగా సుపరిచితమైన పార్టీ ముఖాలు. మిజోరం, తెలంగాణలో బీజేపీ ఒక ప్రధాన శక్తి కానే కాదు. కాంగ్రెస్, ఇతర రాజకీయ పక్షాలు సంప్రదాయ నియమాల ప్రకారం పోటీ చేస్తున్నాయి. ప్రజలలో తమకొక సొంత గుర్తింపు ఉన్న నేతలనే అత్యధిక నియోజకవర్గాలలో తన అభ్యర్థులుగా పోటీకి కాంగ్రెస్ నిలబెట్టింది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ప్రస్తుత ముఖ్యమంత్రులే కాంగ్రెస్ ప్రచారానికి నేతృత్వం వహిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్, మిజోరంలో ముఖ్యమంత్రి జొరామ్ థంగ తమ పార్టీల ప్రచారానికి సారథ్యం వహిస్తున్నారు. ప్రధాన రాజకీయపార్టీల ప్రచార తీరుతెన్నులు భిన్నంగా ఉన్నాయి. తమ అభ్యర్థులకు ఓటు వేయడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో విశ్వాసం ప్రకటించాలని బీజేపీ కోరుతున్నది. ఆయన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు తమకు ఓటు వేయడం ద్వారా మరింత మద్దతునివ్వాలని జాతీయ పాలకపక్షం కోరుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తే అది డబుల్ ఇంజన్ ప్రభుత్వమవుతుందని బీజేపీ శ్రేణులు పదే పదే చెబుతున్నాయి ఇదొక సంక్లిష్ట వాదన. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ఓటర్లు దీన్ని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. తమ ప్రభుత్వాలు రాష్ట్రాభి వృద్ధికి చేసిన కృషి ప్రాతిపదికన తమకు ఓటు వేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్ఎన్ఎఫ్ కోరుతున్నాయి. నరేంద్ర మోదీకి ఈ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది సార్వత్రిక పోరుకు తుది సన్నాహాలు లాంటివని చెప్పవచ్చు. కాంగ్రెస్, ఇతర పార్టీలకు సంబంధిత రాష్ట్రంలో విజేత కావడమే లక్ష్యం. 2024 లోక్‌సభ ఎన్నికలపై అవి ఇంకా దృష్టి సారించలేదు. గత కొద్దినెలలుగా నరేంద్ర మోదీ 'ఉచితాలు'పై ధ్వజమెత్తుతున్నారు. 'ఉచితాల' సంస్కృతి ఆర్థిక వ్యవస్థ పురోగతిని కుదేలుపరుస్తోందని ఆయన ఘోషిస్తున్నారు. మరి ఆయన పార్టీ చేస్తున్నదేమిటి? నవంబర్ 7న పోలింగ్ జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్నికలలకు బీజేపీ విడుదల చేసిన మానిఫెస్టోను చూడండి. వివిధ వర్గాల ప్రజలకు ఎన్నో 'ఉచితాల' తాయిలాలను ఆ పార్టీ ప్రకటించింది. మరి మోదీ ఘోషను సొంత పార్టీయే పట్టించుకోకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? సరే, మెగా ర్యాలీలలో పాల్గొనడంలోనూ మోదీనే అగ్రగామిగా ఉన్నారు. మరి ఆ ర్యాలీలను నిర్వహించేందుకు అయ్యే వ్యయాన్ని ఎవరు భరిస్తున్నారు? ఎన్నికల సంఘం నిర్దేశించిన పరిమితుల కంటే ఆ ర్యాలీల నిర్వహణ వ్యయం అనేక రెట్లు అధికంగా ఉండదూ? మరి ఈ సొమ్మంతా చట్ట బద్ధంగానే బీజేపీకి సమకూరుతుందా? నిరుద్యోగిత, ధరల పెరుగుదల ప్రజలను అమితంగా కలవరపెడుతున్న సమస్యలు. నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు లక్షలాది ఉద్యోగాలను సృష్టించాయని బీజేపీ చెప్పుతోంది. నిరుద్యోగిత విషయంలో అధికారిక గణాంకాలను చూసినా లేక ప్రైవేట్ పరిశోధనా సంస్థ సిఎమ్ఐఇ నివేదికలను చూసినా బీజేపీ వాదనలో సత్యం లేశమాత్రం కూడా లేదని స్పష్టమవుతుంది. ఇక ధరల విషయానికివస్తే సాధారణంగా అందుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. నిరుద్యోగాన్ని, ధరలను తగ్గించడంలో బీజేపీ విఫలమయింది. కనుకనే మోదీ తన ఎన్నికల ప్రచార ప్రసంగాలలో వాటి విషయమై మౌనం వహిస్తున్నారు. అలాగే కుల గణనపై మాట దాటవేస్తున్నారు. నిజానికి కుల గణనను బీజేపీ వ్యతిరేకిస్తుందన్న విషయం ప్రజలకు తెలుసు. మరి కుల గణన, నిరుద్యోగిత, ధరల పెరుగుదలను కాంగ్రెస్ పార్టీ తన ప్రధాన ప్రచార ఆయుధాలుగా చేసుకోకుండా ఎలా ఉంటుంది? కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా, ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాలలోను బీజేపీ ఒక బలహీన వికెట్‌పై ఉన్నది. కేవలం మూడు రాష్ట్రాల (ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్)లో ప్రత్యర్థి పార్టీలకు అది గట్టి పోటీ నిస్తోంది. బీజేపీ వ్యతిరేక ఓటును చీల్చేందుకు మూడో పక్షమేదీ ఆ రాష్ట్రాలలో లేదు. ఆ మూడింటిలో రెండు రాష్ట్రాలలో బీజేపీ ఓడిపోతే, గెలిచే రాష్ట్రం ఒకే ఒక్కటి అవుతుంది. ఇదొక స్వల్ప విజయం మాత్రమే. కనుక అదొక పరాజిత పార్టీగా మిగిలిపోతుంది. ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ ఒక ప్రధాన పోటీదారుగా ఉన్నది. నా అంచనాలో అది గెలిచే రాష్ట్రాల సంఖ్య బీజేపీ విజయం సాధించే రాష్ట్రాల సంఖ్య కంటే ఎక్కువగా ఉంటుంది. అచ్ఛేదిన్ (మంచిరోజులు) గురించి బీజేపీ ఇంకెంత మాత్రం మాట్లాడడం లేదు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల సృష్టి గురించి సైతం మాట్లాడడం లేదు. అధికారిక పిఎల్ఎఫ్ఎస్ సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం ప్రజల ఆదాయాలలో పెరుగుదల ఉన్నదని బీజేపీ చెప్పగలదా? 2017-18, 2022-23 ఆర్థిక సంవత్సరాల మధ్య పేదలు పేదలుగానే ఉండిపోయారని ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. చెప్పవచ్చినదేమిటంటే ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు ఏ మాత్రం మెరుగుపడలేదు కార్మిక శ్రేణుల, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అది దోహదం చేయడం లేదు. ఈ పరిస్థితులలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు చాలా మందికి ఆశ్చర్యం గొలిపే విధంగా ఉంటాయని నేను భావిస్తున్నాను. 2024 సార్వత్రిక ఎన్నికల గురించి అవి ఆసక్తికరమైన ప్రశ్నలు లేవనెత్తుతాయనడంలో సందేహం లేదు.

# భూతాపం వేగవంతమవుతుంది - శాస్త్రవేత్తలు హెచ్చరిక

భూమి యొక్క "ప్రాముఖ్యమైన సంకేతాలు" మానవ చరిత్రలో ఏ సమయంలోనైనా అధ్వానంగా ఉన్నాయని అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం హెచ్చరించింది, అంటే గ్రహం మీద జీవితం ప్రమాదంలో ఉంది. వాతావరణ సంక్షోభాన్ని ట్రాక్ చేయడానికి వారు ఉపయోగించే 35 గ్రహాల కీలక సంకేతాలలో 20 రికార్డు స్థాయిలో ఉన్నాయని వారి నివేదిక కనుగొంది. అలాగే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు, ప్రపంచ ఉష్ణోగ్రత మరియు సముద్ర మట్టం పెరుగుదల, సూచికలలో మానవ పశువుల జనాభా సంఖ్యలు కూడా ఉన్నాయి. గ్లోబల్ గాలి ఉష్ణోగ్రత, సముద్ర ఉష్ణోగ్రత, అంటార్కిటిక్ సముద్రపు మంచు విస్తీర్ణంతో సహా అనేక వాతావరణ రికార్డులు 2023లో అపారమైన మార్జిన్ల ద్వారా బద్దలయ్యాయని పరిశోధకులు తెలిపారు. అత్యధిక నెలవారీ ఉపరితల ఉష్ణోగ్రత జూలైలో నమోదైంది, బహుశా 100,000 సంవత్సరాలలో గ్రహం అత్యంత వేడిగా ఉంటుంది. కెనడాలో అపూర్వమైన కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను ఉత్పత్తి చేసే అసాధారణమైన అడవి మంటల సీజన్‌ను శాస్త్రవేత్తలు హైలైట్ చేశారు. ఇవి మొత్తం ఒక బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ ని కలిగి ఉన్నాయి, ఇది ప్రపంచంలో ఐదవ అతిపెద్ద కాలుష్యకారక మైన జపాన్ యొక్క మొత్తం వార్షిక ఉత్పత్తికి సమానం. కాలిపోయిన భారీ ప్రాంతం కొత్త అగ్నిమాపక పాలనలోకి దారితీస్తుందని వారు చెప్పారు. మానవ శ్రేయస్సు ప్రాధాన్యతనిచ్చే అలాగే ధనవంతుల అధిక వినియోగం, అధిక ఉద్గారాలను తగ్గించే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పరివర్తనను పరిశోధకులు కోరారు. 2019లో దాదాపు 50% ప్రపంచ ఉద్గారాలు టాప్ 10% ఉద్గారాలు కారణమని వారు తెలిపారు. యుఎస్ లోని ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ నివేదిక రచయిత డాక్టర్ క్రిస్టోఫర్ వోల్ఫ్ ఇలా అన్నారు: "మానవత్వం సురక్షితంగా ఇవ్వగలిగే దానికంటే ఎక్కువ భూమి నుంచి తీసుకోవడం యొక్క మూల సమస్యను పరిష్కరించే చర్యలు లేకుండా, మేము మా మార్గంలో ఉన్నాము. సహజ మరియు సామాజిక ఆర్థిక వ్యవస్థలు మరియు భరించలేని వేడి, ఆహారం, మంచినీటి కొరత ఉన్న ప్రపంచం యొక్క సంభావ్య పతనానికి. "2100 నాటికి, 3 బిలియన్ల నుండి 6 బిలియన్ల మంది ప్రజలు భూమి యొక్క నివాసయోగ్యమైన ప్రాంతం వెలుపల తమను తాము కనుగొనవచ్చు, అంటే వారు తీవ్రమైన




వేడి, పరిమిత ఆహార లభ్యత మరియు పెరిగిన మరణాల రేటును ఎదుర్కొంటారు." "మన గ్రహం మీద జీవితం స్పష్టంగా ముట్టడిలో ఉంది. గణాంక పోకడలు వాతావరణ-సంబంధిత వేరియబుల్స్, విపత్తుల యొక్క లోతైన భయంకరమైన నమూనాలను చూపుతాయి. వాతావరణ మార్పులతో పోరాడుతున్న మానవాళికి సంబంధించి నివేదించడానికి మేము తక్కువ పురోగతిని కనుగొన్నాము అని ఓరెగాన్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విలియం రిప్పల్ అన్నారు. "వాతావరణ వాస్తవాలను తెలియజేయడం విధాన సిఫార్సులు చేయడం మా లక్ష్యం. ఏదైనా సంభావ్య అస్తిత్వ ముప్పు గురించి మానవాళిని అప్రమత్తం చేయడం, చర్య తీసుకోవడంలో నాయకత్వాన్ని చూపించడం శాస్త్రవేత్తలు సంస్థల నైతిక విధి. 15,000 మంది శాస్త్రవేత్తలచే ఆమోదించబడిన 2019 నివేదిక యొక్క నవీకరణ భాగంగా "అనేక దశాబ్దాలుగా, కొనసాగుతున్న మానవ కార్యకలాపాల వల్ల సంభవించే తీవ్రమైన వాతావరణ పరిస్థితుల ద్వారా గుర్తించబడిన భవిష్యత్తు గురించి శాస్త్రవేత్తలు స్థిరంగా హెచ్చరిస్తున్నారు" . "దురదృష్టవశాత్తు, సమయం ముగిసింది . గ్రహ వ్యవస్థలను ప్రమాదకరమైన అస్థిరతలోకి నెట్టివేస్తున్నాము." యూనివర్శిటీ ఆఫ్ ఎక్సెటర్ ప్రొఫెసర్ టిమ్ లెంటన్ ఇలా అన్నారు: "ఈ రికార్డు తీవ్రతలు తమలో తాము ఆందోళన కలిగిస్తాయి, అవి కోలుకోలేని నష్టాన్ని కలిగించి, వాతావరణ మార్పులను మరింత వేగవంతం చేసే టిప్పింగ్ పాయింట్‌లను ప్రేరేపించే ప్రమాదంలో ఉన్నాయి. "క్లైమేట్ టిప్పింగ్ పాయింట్ల క్యాస్కేడ్‌ను నిరోధించడానికి మనం చేయవలసింది చాల ఉంది, మన సమాజాలు ఆర్థిక వ్యవస్థలలో సానుకూల చిట్కాలు గుర్తించడం ప్రేరేపించడం, స్థిరమైన భవిష్యత్తుకు వేగవంతమైన, న్యాయమైన పరివర్తనను నిర్ధారించడం." "2023లో జరిగిన విపరీతమైన వాతావరణ సంఘటనల క్రూరత్వం తో దిగ్భ్రాంతికి గురయ్యాము, బాధల యొక్క తీవ్ర బాధాకరమైన దృశ్యాలు బయటపడతాయి. మేము ఇప్పుడు ప్రవేశించిన నిర్దేశించని భూభాగానికి మేము భయపడుతున్నాము. సెప్టెంబర్ మధ్య నాటికి, 38 రోజులు ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5%జ% కంటే ఎక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది, ఇది వాతావరణ సంక్షోభాన్ని పరిమితం చేయడానికి ప్రపంచ దీర్ఘకాలిక లక్ష్యం. ఈ ఏడాది వరకు ఇలాంటి రోజులు చాలా అరుదుగా ఉండేవని పరిశోధకులు తెలిపారు. శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన ఇతర విధానాలలో శిలాజ ఇంధన సబ్సిడీలను తొలగించడం, అటవీ రక్షణ పెంచడం, సంపన్న దేశాల్లో మొక్కల ఆధారిత ఆహారాల వైపు మళ్లడం మరియు కొత్త బొగ్గు ప్రాజెక్టులను ముగించడానికి మరియు చమురు మరియు గ్యాస్‌ను దశలవారీగా తగ్గించడానికి అంతర్జాతీయ ఒప్పందాలను అనుసరించడం వంటివి ఉన్నాయి. "స్వచ్ఛంద కుటుంబ నియంత్రణ ద్వారా మరియు సంతానోత్పత్తి రేటు తగ్గించే స్త్రీలు బాలికల విద్య హక్కులకు మద్దతు ఇవ్వడం ద్వారా లింగ న్యాయం మానవ జనాభా స్థిరీకరించడానికి, అలాగే క్రమంగా తగ్గించాలని మేము పిలుస్తాము" . "పెద్ద సమస్య పెద్ద పరిష్కారం కావాలి. అందువల్ల, వాతావరణ అత్యవసర పరిస్థితి పై మన దృక్పథాన్ని కేవలం ఒక వివిక్త పర్యావరణ సమస్యల నుండి దైహిక, అస్తిత్వ ముప్పుగా మార్చాలి. గ్లోబల్ హీటింగ్ వినాశకరమైనది అయినప్పటికీ, ఇది మనం ఎదుర్కొంటున్న తీవ్రమవుతున్న, పరస్పరం అనుసంధానించబడిన పర్యావరణ సంక్షోభం యొక్క ఒక కోణాన్ని మాత్రమే సూచిస్తుంది - ఉదా, జీవవైవిధ్య నష్టం, మంచినీటి కొరత మహమ్మారి." గ్లోబల్ కార్బన్ ప్రాజెక్ట్ వద్ద డాక్టర్ గ్లెన్ పీటర్స్, 2023లో గ్లోబల్ %జూ%2 ఉద్గారాల ప్రాథమిక అంచనా 1% పెరిగి మరో రికార్డుకు చేరుకుందని ఇటీవల చెప్పారు. 1.5%జ% హీటింగ్‌లో ఉండే మంచి అవకాశం కోసం ప్రపంచ ఉద్గారాలు తప్పనిసరిగా 45% తగ్గుతాయి. సెప్టెంబరులో, తొమ్మిది గ్రహాల సరిహద్దులను ఉపయోగించి భూమి వ్యవస్థ యొక్క విభిన్న విశ్లేషణ ఈ గ్రహం యొక్క లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు చాలా దెబ్బతిన్నాయని నిర్ధారించింది, తద్వారా భూమి "మానవత్వానికి సురక్షితమైన ఆపరేటింగ్ స్థలం వెలుపల ఉంది". వాతావరణం, నీరు మరియు వన్యప్రాణుల వైవిధ్యం వంటి కీలకమైన ప్రపంచ వ్యవస్థల పరిమితులు గ్రహాల సరిహద్దులు - వీటికి మించి ఆరోగ్యకరమైన గ్రహాన్ని నిర్వహించే వారి సామర్థ్యం విఫలమయ్యే ప్రమాదం ఉంది.

డా. యం. సురేష్ బాబు

# ఎన్నికలలో సామాజిక మాధ్యమాల పాత్ర అమోఘం !

ప్రస్తుత సమాజంలో చరవాణి (మొబైల్ ఫోన్) నోడ్చి జీవితంలో ఒకభాగం అయిపోయింది. అది లేకపోతే జీవితమేలేనట్లుగా తయారై, అందులో యువత సామాజికమాధ్యమాలను వినియోగించడానికే అత్యధికసమయాన్ని కేటాయిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. ఒకప్పుడు సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలంటే ఎంతో శ్రమనోడ్చి ఎదురుచూడాల్సి వచ్చేది. కానీ సామాజికమాధ్యమాల వినియోగం వాడుకలోకివచ్చాక నైపుణ్యం ఉంటే రాత్రికిరాత్రే సెలబ్రిటీగా అవతారం ఎత్తుతుండడం చూస్తూనేఉన్నాం. దీనికిగల ప్రధాన కారణం వీక్షకుల సంఖ్య ఎక్కువగా ఉండటం. అంటే ఏదైనా సమాచారాన్ని వ్యాప్తిచేయాలంటే సామాజికమాధ్యమాలు ఎలా ఉపయోగపడుతున్నాయో అవగతం అవుతుంది. ఎవరైనా, ఎప్పుడైనా, ఏవైనా సంఘటనల నేపథ్యంలో తమభావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడానికి ఒక వేదికగా తయారైపోయింది. అంతెందుకు ఒకప్పుడు సమాజంలో ఏం జరుగుతుందో, జరగబోతుందో అనేవిషయాన్ని వివిధ న్యూస్ పేపర్స్, న్యూస్ చానల్స్ చూస్తేనే తెలిసేది. కానీ ప్రస్తుతం అరచేతిలోనే అనుక్షణం ఎప్పటికప్పుడు జరిగేవిషయాలను తెలుసుకోవడానికి దోదపడుతుంది. అంటే కారణం సోషల్ మీడియా అని చెప్పక తప్పదు. ప్రస్తుతం ఎన్నికలనేపథ్యంలో సోషల్ నెట్ వర్క్స్ ఎలాంటి పాత్ర పోషిస్తున్నాయో వేరే చెప్పనక్కరలేదు. ప్రత్యేకంగా ఎన్నికల విషయంలో రాజకీయపార్టీలు ప్రచారంలో భాగంగా సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసుకుం టున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను వివిధ రాజకీయపక్షాలు ,ప్రభుత్వాలు తమ మనుగడకై ఉపయోగించుకుంటూ సామాన్య మానవునికి అందుబాటులోకి వెళ్ళుతున్నాయి .2014 పార్లమెంట్ ఎన్నికలలో మొదటిసారిగా నరేంద్ర మోడీ ట్విటర్ తో ప్రారంభించి, వాట్సాప్, పేసుబుక్, తమ పార్టీ సభ్యత్వాలకై ప్రత్యేక యాప్ లను ఉపయోగించుకుంటూ, అప్పటికే 8 సంవత్సరాలకుపైగా ప్రభుత్వాన్నీ నడుపుతున్న యుపిఏపార్టీ అధికారంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, అవినీతికి పాల్పడ్డారని, కుటుంబపాలనకు చరమగీతం పాడాలని మరొక ప్రక్క ఎన్డీయేకు అధికార పగ్గాలను చేపట్టడానికి సహకరిస్తే నల్లధనాన్ని వెలికితీస్తానని, అవినీతిరహిత పాలన అందిస్తానని, పలు అభివృద్ధికార్యక్రమాలు చేపడుతామని, తమ మ్యానిఫెస్టోను రూపొందించి, సామాజికమాధ్యమాల ప్రచారం కొనసాగించి అధికారం చేపట్టింది. నాటి నుండి నేటి వరకు ఆ



ప్రభుత్వం ఎలాంటి కార్యకలాపాలను మొదలుపెట్టిన సామాజికమాధ్యమాల ద్వారా క్షేత్రస్థాయిలోకి సమాచారాన్ని చేర్చగలుగుతున్నారు. దానిని గ్రహించిన మిగతాపార్టీలు సైతం ప్రస్తుత కాలానికనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సామాజికమాధ్యమాల వినియోగంలో వరిగెడుతున్నాయని చెప్పవచ్చు. నేడు ఒక్కొక్కఇంట్లో రెండుకు పైగా స్మార్ట్ ఫోన్ల వాడకం కొనసాగు తున్నది. ధనిక, పేద, అక్షరాస్యుడు, నిరక్ష్యరాస్యుడనే భేదాలు లేకుండా వ్యవసాయ కూలీలు, జంతువుల కాపలాదారులు సైతం స్మార్ట్ ఫోన్లు కలిగిఉండి వివిధ సామాజికమాధ్యమాలలో అకౌంట్స్ తెరిచి ఉపయోగిస్తున్నారన డంలో ఎలాంటి అవాస్తవంలేదు. అలాగే నేడు ఉన్నతమైన విద్యనభ్యసించి వివిధరకాల ఉద్యోగాలు చేస్తున్నవారు ఎక్కువగా పట్టణాలు, నగరాలలో నివసించేవారు యాంత్రికపరమైన జీవనాన్ని గడుపుతున్నారు, ప్రభుత్వాల పనితీరును, రాజకీయపక్షాల వాగ్దానాలను సైతం గమనించలేని పరిస్థితిలలో వున్నారు. వీరందరుకూడా తీరిక సమయాలలో సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడం మూలంగా ప్రస్తుత రాజకీయపరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. కావున వీరందరి కోసం అతి సులభంగా వారి వారి సమాచారాన్ని చేరవేయడానికి యూట్యూబ్ ఫేస్బుక్ ట్విట్టర్ లాంటి ఎన్నో రకాల యాప్ లను ఉపయోగించుకొని తమ గెలుపుకోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. తెలంగాణరాష్ట్రంలో సైతం గతంలో కల్వకుంట్ల తారకరామారావు సైతం ట్విట్టర్ వేదికగా పలుసమస్యలకు స్పందిస్తూ, వెంటనే పరిష్కారంకై చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ప్రతి నియోజకవర్గం నుండి ప్రతి ఎమ్మెల్యే, ప్రతిపక్షనాయకులు సైతం సామాజిక మాధ్యమాలలో ఖాతాలు తెరిచి ఒక ప్రత్యేక బృందాన్నీ ఏర్పాటుచేసి, అనుక్షణం కార్యకర్తలకు అందుబాటులో వుంటూ తమ ప్రచార కార్యకలాపాలను గావిస్తున్నారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలన్నా, తమ కార్యకలాపాలను కార్యకర్తలకు తెలియజేయాలనుకున్నా, ప్రజల మన్ననలు పొందటాన్ని ఏ పనినిచేసిన కేవలం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాపైననే ఆధారపడే వారు. కానీ నేడు ఆ పరిస్థితులు మారి, ఏ విషయాన్నైనా క్షణాల్లో ప్రజలకు అందజేస్తున్నారంటే కారణం సామాజిక మాధ్యమాలే అని చెప్పకతప్పదు. ప్రతి విషయం, ప్రతి కార్యక్రమాన్ని అప్లోడ్ చేయడానికి, స్పందించదానికంటూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదిగాయి. సామాజికమాధ్యమాలలో ఎక్కువగా యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, ఫేసుబుక్, మెసెంజర్, ఇన్స్టా గ్రామ్ లను ఎక్కువగా వాడుతూ ప్రతి సంఘటనను, ప్రతి విషయాన్నీ కార్యకర్తలకు చేరువచేస్తున్నారు. ఎంతగానంటే న్యూస్ ఛానల్స్ ,పేపర్లు సైతం వాటినిబట్టి వార్తలు వ్రాసుకునే స్థాయికి ఎదిగాయన్నా ఆశ్చర్యం అక్కరలేదు. ఈమధ్య ప్రజలు సైతం పలురకాల విషయాలను, సంఘటనలను, సమాచారాలను డ్రాఫ్ట్స్ ద్వారానో, ఫోటోల ద్వారానో, వీడియో రూపంలో గానీ అప్లోడ్ చేసి ప్రజలలో రోజురోజుకు ఆదరణను పెంచుకుం టున్నారు. అందుకే ఈ ధపాజరిగే శాసనసభ ఎన్నికలలో వివిధ రాజకీయపార్టీలు ఏయే నియోజకవర్గాలలో ఎవరెవరికి టికెట్స్ ఇచ్చారు, వివిధ పార్టీలయొక్క మ్యానిఫెస్టో ఏంటి ? ఎవరు గెలిస్తే ఏం చేయబోతున్నారు ? ఇతరులపై వారు చేసే కామెంట్స్ ఏంటి ? వివిధ రకాల సర్వేలు ఏం చెబుతున్నాయి ? అనే పలు విషయాలను సులభంగా తెలుసుకోవడానికి ఈ మాధ్యమాలు ఉపకరిస్తున్నాయనడంలో నిజంలేకపోలేదు. ఏదఏమైనప్పటికి ప్రస్తుతరాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏ మీడియా ద్వారానైనాసరే వాస్తవపరిస్థితులను సమీక్షించి చైతన్యమవ్వడే కాకుండా సమాజాన్ని సైతం జాగృతం చేయాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉన్నది. ఏయే నియోజకవర్గాలలో ఎవరెవరు పోటీ చేస్తున్నారు ?అందులో సమర్ధుడైనవ్యక్తి ఎవరు? ఎవరు నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయుగలరు ? ఎవరు రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేయగలరు ?వాస్తవిక సమాచారాన్ని, వివరాలనువివరిస్తూ ప్రజలకు తెలియజేస్తూ, ఓటుహక్కు వినియోగం గురించి మరింత చైతన్యాన్ని కలిగించేవిధంగా ప్రతిఒక్కరూ భాగస్వామ్యం పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వివిధ రాజకీయపార్టీలు ఓటర్లను ఆకర్షించి, అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకోని ఉచిత హామీలను సైతం వెల్లడించి, ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతివిషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైననిర్ణయాన్ని తీసుకుని, సమర్ధుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్తవహిస్తూ మంచిసమాచారాన్ని చేరవేయుడానికి సామాజికమాధ్యమాలను వినియోగించుకోవాలని ఆశిద్దాం.

**డా. పోలం సైదులు ముదిరాజ్**

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**20 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం**



నందిగామ నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి: ఈ మధ్య కాలంలో ఎన్.టి.ఆర్.జిల్లా నందిగామ టౌన్ ఎన్.టి.ఆర్.రోడు ఏరియాలో మరియు నందిగామ టౌన్ లోపల ఏరియాల ఎవరో గుర్తు తెలియని వ్యక్తు లు తాళం వేసి వున్న ఇళ్ళ తాళం పగలగొట్టి దొంగత నం చేశారని ఇచ్చిన ఫిర్యాదుల మేరకు నందిగామ పోలీస్ వారు సదరు సంఘటనా స్థలాలకు చేరుకొని విచారించి కేసులను నమోదు చేయడం జరిగింది. నందిగామ పోలీస్ వారు సంఘటనా స్థలంలో ఆధా రాలను సేకరించి దర్యాప్తుప్రారంభించడంజరిగింది. ఈ నేపథ్యంలో దొంగతనం కేసులను త్వరితగతిన చేదిం చి నిందితులను అరెస్ట్ చేయాలని సబ్ డివిజన్ ఏ. సి.పి. శ్రీ జనార్ధన నాయుడుపర్యవేక్షణలో టౌన్ ఇ న్స్పెక్టర్ శ్రీ జె.ఆర్.కె.హనీష్ వారి సిబ్బందితో కలిసి మూడు బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను మరియు సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగిచుకుని అనుమానితులు మరియు పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయ డం జరిగింది. దర్యాప్తులో బాగంగా ఇన్స్పెక్టర్ జె. ఆర్.కె.హనీష్, ఎస్.ఐ. శ్రీ పండుదొర వారి సిబ్బంది జ్యోతి బాబు, జాలయ్య లకు రాబడిన పక్కా సమా చారం మేరకుఈ నెల17 వ తేదీ నందిగామ టౌన్ పో లీస్ స్టేషన్ పరిధిలోని అనాసాగారం కొత్త బైపాస్ స ర్వీస్ రోడ్డు సమీపంలో అనుమానితుడైన వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించగా ప్రకాశం జిల్లా. చీరాల టౌన్ నవాబ్ పేటకు చెందిన షేక్ అల్తాఫ్ ఏ అప్పుఏఆఫ్రోజ్ (43 సం.) అను వ్యక్తిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు కంచిక చర్ల గ్రామానికి చెందిన మణి కంఠను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి చోరీ సొత్తు స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. 13 కేసులలో చోరీ కాబడిన సు మారు 156 గ్రాముల బంగారం, 8.820 గ్రాముల వెం డి ఆభరణాలు, దొంగతనానికి ఉపయోగించిన కారు, బైకులను మరియు 40,000/- నగదు మొత్తం సు మారు 20 లక్షల రూపాయల విలువైన చోరి సొత్తును స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేశారు నిందితులను ప ట్టుకోవడం మరియు వారి వద్ద నుండి చోరీ కాబడిన సుమారు 20 లక్షల రూపాయల విలువైన చోరి సొ త్తును స్వాదీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించి న నందిగామ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ జె.ఆర్.కె.హనీష్ఎ స్.ఐ. శ్రీ పండుదొరమరియు వారి సిబ్బంది జ్యోతి బాబు, జాలయ్యలను నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్ మరియు ఇత పోలీస్ అధికా రులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి ఆధ్వర్యంలో కలెక్టర్ శివ శంకర్ జన్మదిన వేడుకలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ 43వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు , అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి ఆధ్వర్యంలో 43కేజీ లా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ లోతెటి శివ శంకర్ కి క్రేన్ ద్వారా భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం శివ శంకర్ కి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి కలెక్టర్ శివ శంకర్ ని ఆశీర్వదించారు. కలెక్టర్ శివ శంకర్ నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శివ శంకర్ కి కాల్వ రవి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమం అనంతరం స్థానిక లింగంగుంటలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు ఫ్రూట్స్ పంచే కార్యక్రమం కాల్వ రవి ఏర్పాటు చేశారు గవర్నమెంట్ హాస్పిటల్ వారు కలెక్టర్ ని ఘనంగా స్వాగతం పలికి హాస్పిటల్ మేనేజ్మెంట్ కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం రోగులకు కాల్వ రవి మరియు కలెక్టర్ లోతేటి శివశంకర్ ఫ్రూట్స్ పంచడం జరిగింది. అలాగే ప్రతిరోజూ ప్రజలతో మమేకం అయి, పల్నాడు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండే మనస్సున్న మా రాజు అంబేద్కర్ వారసుడు అంబేద్కర్ ఆలోచన విధానాలని పల్నాడు జిల్లాలో ముందుకు తీసుకెళ్తున్న కార్యదీక్షుడు ప్రతి పౌరుడు విద్యా ఉద్యోగ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలని నిత్యం ప్రజల కోసం పని చేస్తున్న పల్నాడు జిల్లా మొట్ట మొదటి కలెక్టర్ మన లోతేటీ శివ శంకర్ ఐఏఎస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాల్వ రవి ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన సమితి చైర్మన్...ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ సంఘ అధ్యక్షులు జడ్డా జ్యోతి రాజు, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ నరసరావుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దొడ్డ ఇందిరా , బొమ్మ విజయ్, ఏసుబాబు వేములయ్య, థామస్, వేణు, అనిల్ కుమార్, భాష ఏసుపాదం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనీ కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండలంలో పొలాలను సందర్శించిన ఎక్స్టర్నల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ రవి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 18 : ఆనందపురం మండలంలో బోని మరియు పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంఉత్తమ పంటల యాజమాన్య పద్ధతులు వరి పంట ధ్రువీకరణ లో భాగంగా ఎక్స్టర్నల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ %ూ%.రవి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉద్యానవన ఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారితో ఒప్పందం చేసుకున్న 15 మంది రైతుల యొక్క ధాన్యం నమూనాలను వారి పొలాలకు వెళ్లి రైతుల సమక్షంలో సేకరించడం జరిగింది. ఈ నమూనాలను పురుగు మందులు మరియు ఎరువుల అవశేషాలు ఎంత మోతాదులో ఉన్నాయో పరీక్ష కొరకు బెంగళూరు ల్యాబ్ కి APSOPCA ద్వారా పంపించేందుకు సంబంధిత డాక్యుమెంట్స్ ను జతపరిచి రిజిస్టర్ పార్సెల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులతో GAP సర్టిఫికేట్ కోసం పాటించవలసిన విధివిధానాల కోసం చర్చించడం జరిగింది. ఈ ఉత్తమ యాజమాన్య పద్ధతుల కు సంబంధించిన ధ్రువీకరణ పత్రం మంజూరు అయిన తర్వాత రైతులు పండించిన ధాన్యాన్ని FPO ద్వారా మిల్లింగ్ చేసుకుని వచ్చిన బియ్యాన్ని మార్కెట్లో అమ్ముకోవడమే కాకుండా వేరే దేశాలకు కూడా ఎగుమతి చేసుకునే వీలు ఉంటుందని తెలియజేశారు. మనదేశంలో మేలైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశలో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ పథకాన్ని అభివృద్ధి చేసింది ఈ పథకం దేశీయ అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను తీర్చేందుకు ఉత్పత్తుల నాణ్యత పెంపుదల చేసేందుకు వ్యవసాయ కూలీల ఆరోగ్యం వారి భద్రత ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంచడం తక్కువ పెట్టుబడి తద్వారా రైతులకు అధిక గిట్టుబాటు ధర కల్పించడం ఈ IndGAP ఫ్రేమ్ ప్రధాన ఉద్దేశం ఈ కార్యక్రమంలో భీమునిపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ బి. విజయ్ ప్రసాద్ గారు , జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ చదువుల సుబ్రహ్మణ్యం గారు,మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి సి.హెచ్ సంధ్య రత్న ప్రభ గారు , మండల వ్యవసాయ అధికారి పద్మనాభం సింహాచలం గారు ఏఈఓ శ్రీనివాసరావు గారు VAA రమాదేవి,స్థానిక వి.ఏ ఏ. దిలీప్ విశాఖ ఉద్యాన ఫల సీఈఓ మరియు క్యూ ఎం ఎస్ మేనేజర్ MVS రాజుగారు మరియు రైతులు పాల్గొన్నారు .

# మన జీవన వైవిద్యాన్ని మనమే కాపాడుకుందాం: భీమిలి కేజీబీవీ విద్యాసంస్థ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 18 :మనం జీవవైవిధ్యాన్ని మనవే కాపాడుకుందాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి - జె. వి. రత్నం పిలుపునిచ్చారు. శనివారం ఉదయం భీమిలి లోని కేజీబీవీ విద్యాసంస్థలలో నిర్వహించిన ఎకో వైజాగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పశుపక్ష్యాదులకు నీరు, ఆహారం అందుబాటులో ఉంచుదామన్నారు. పిచ్చుక గూళ్ళు ఏర్పాటు చేసి వాటి సంతతి పెరగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎకో వైజాగ్ లోని ఐదు అంశాలను జయప్రదమని, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ లైఫ్ లోని 75 అంశాలు విజయవంతంగా అమలు చేయాలని కోరారు . ప్రతి ఒక్కరూ తమ కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గించుకోవడానికి కృషి చెయ్యాలి అన్నారు. ప్రకృతి ఆధారిత పంటలను ఆహారంగా తీసుకుంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ కుమారి గంగ మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ తో కలిసి నిర్వహిస్తున్నాం అని వివరించారు. ప్రతి విద్యార్థికీ పర్యావరణ పరిరక్షణ అంశాల మీద అవగాహన కల్పించేందుకు విద్యా సంస్థలు కృషి చెయ్యాలి అన్నారు. అంతేకాక ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజు మొక్కలు నాటాలని, పెంచాలని ఆమె కోరారు. విశాఖ నగరంలో నిర్వహిస్తున్న ఎకో వైజాగ్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆశించిన ఫలితాలను సాధించడానికి అవసరమైన కృషి చెయ్యాలి అన్నారు. లెక్చరర్ పావని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. ప్రకృతి వనరులు మీద ఆధారపడి జీవించే మనం ప్రకృతి వనరులు కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనమీద ఉంది అని గుర్తించాలి అన్నారు. మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం ప్రకృతి వరప్రసాదం అన్నది గుర్తెరిగి జీవించాలని కోరారు. భూమి మీద సమస్త జీవరాశినీ కాపాడాలని. ఏ జీవి అంతరించినా దాని దుష్ప్రభావం మానవాళి మీద ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్ కీర్తి, కే యశోద, కుసుమ కిరణ్, పి శాంతి, బివి స్రవంతి, వసంత, జి మహాలక్ష్మి, టి యశోద, గ్రీన్ క్లైమేట్ టీం వాలంటీర్లు రాజేశ్వరి, రవితేజ పలువురు విద్యార్థులు మాట్లాడారు.

# అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 18:పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ ఏనుగుపాలెం గ్రామంలో గ్రామానికి అనుకొని ఉన్న సర్వే నెంబర్ 317 లో గల కొండపై స్థానికులు కొంతమంది భూ అక్రమ దారులు రాత్రి కి రాత్రే జెసిబి లతో కొండను చదును చేసి కోట్ల విలువైన భూమిని కబ్జా చేసి అక్రమ కట్టడాలను కట్టడం మొదలుపెట్టారు. వి ష య ం ం తెలుసుకున్న తాసిల్దార్ వేణుగోపాల్ అధికారులను పిలిచి అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టమని ఆదేశించారు .తాసిల్దార్ ఆదేశాలు మేరకు ఆర్ ఐ కోటేశ్వరరావు మరియు రెవెన్యూ సిబ్బంది ఏనుగుపాలెం కొండ దగ్గరికి చేరుకొని అక్రమ కట్టడాలను పరిశీలించి అక్రమ కట్టడాలను తొలగించడం ప్రారంభించారు. ఈ విషయమై తాసిల్దార్ మాట్లాడుతూ ఎటువంటి అక్రమ కట్టడాలనైన ఉపేక్షించేది లేదంటూ సదరు వ్యక్తులు సూచనలు చేశారు. మరలా ఇదే పునరావృతం అయినట్లయితే అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టటానికి కూడా వెనకాడబోమని ఆయన అన్నారు. ఇది ఇలా ఉండగా ఏనుగుపాలెం గ్రామస్తులు అక్రమార్కులకి గత ప్రభుత్వాల హయాంలో ఇళ్ల స్థలాలు కొంతమందికి వచ్చాయని మరి కొంతమందికి ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ఇల్లులు వచ్చాయని కొండపై ఇళ్లలో కట్టుకొని నివసిస్తూ ఉన్నారని వాళ్ళకి నివాస స్థలాలు ఉన్నప్పటికీ కూడా నాయకులు అండదండలు పుష్కలంగా ఉండటం వల్ల కోట్ల విలువ చేసే కొండ భూమిని చదును చేసి ఆక్రమించుకుంటున్నారని ఇదే స్థలాన్ని ఇల్లు లేని పేద వాళ్ళకి ఇచ్చినట్లయితే వారికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని స్థానికులు అంటున్నారు. గతంలో కూడా పూర్వ తాసిల్దారు ఉన్నప్పుడు కూడా ఇలాగే జరిగిందని అప్పుడు అధికారులు వచ్చి అక్రమ దారులను మందలించి హెచ్చరిక బోర్డు పెట్టారని అన్నారు .దీని కొరకు శాశ్వత పరిష్కారం చూడాలని స్థానికులు కోరుతున్నారు.


**నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?**

మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

**కావలెను**
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com




SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును

| సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును మీ డిపాజిట్ లభించే వడ్డీ | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# గుండెకింది తడిని స్పృశించేదే అసలైన కవిత్వం

## ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు



విజయవాడ,ప్రజాపాలన,ప్రతినిధి : వేగం పెరిగిన నేటి కాలంలో సమాజాన్ని చదివే తీరిక ఎవరికీ వుండటం లేదని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు అన్నారు. స్థానిక ఠాగూర్ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 11 గంటలకు మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్యర్యంలో కొమ్మవరపు విల్సన్ రావు రచించిన 'నాగలి కూడా ఆయుధమే..' కవితా సంపుటి ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిధిగా విజయబాబు హాజరయ్యారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ– ప్రతి మనిషీ పుస్తకాలు చదవడం నేర్చుకోవాలన్నారు. అందుకు గ్రంథాలయాల్ని ఉపయోగించుకోవాలన్నారు. కనీసం రోజుకు ఒక పేజీ అయినా చదవాలన్నారు. గుండెకింది తడిని స్పృశించే కవిత్వం నేటితరం కవుల నుండి ఆశిస్తున్నానన్నారు. అలాంటి కవిత్వమే సమాజంలో మార్పు తీసుకొస్తుందన్నారు. మహాకవి శ్రీశ్రీ కవిత్వాన్ని మనం ఇప్పటికీ చెప్పుకున్నట్టే ఐదు దశాబ్దాల తర్వాత కూడా మన కవిత్వం గురించి రేపటితరం చెప్పుకోవాలంటే శ్రీశ్రీ స్థాయిలో కవిత్వం రాయాలని నేటితరం కవులకు సూచించారు. సభకు అధ్యక్షత వహించిన విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ– కవిత్వం కోసం కుటుంబాన్ని, సమాజాన్ని, వృత్తినీ వదిలేసిన కవులు ఎందరో వున్నారన్నారు. విల్సన్రావు కవిత్వంలో దళిత విప్లవ అస్థిత్వ వాదాల అనవాళ్ళు కనిపిస్తున్నాయన్నారు. సుప్రసిద్ధ సాహితీవేత్తలు సాగర్ శ్రీరామకవచం, బంగార్రాజు కంఠ, సీనియర్ జర్నలిస్టు ఘంటా విజయ్కుమార్ సభలో మాట్లాడారు. పుస్తకాన్ని అనిల్ డ్యాని సమీక్షించారు. కొమ్మవరపు విల్సన్ రావు తన స్పందనని తెలియజేశారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీమతి జమలాపూర్ణమ్మ, గ్రేడ్ వన్ గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లెతీగ కలిమిశ్రీ తొలుత అతిధుల్ని వేదికపైకి ఆహ్వానించగా, కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ నిర్వహించారు.

# సిపిఐ అధ్వర్యంలో నిర్వహించే 30గంటల దీక్షను విజయవంతం చేయండి: సిపిఐ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి




గుడివాడ : కృష్ణాజాలాల పునః పంపిణి నోటిఫికేషన్ వెంటేనే రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20,21తేదిలలో విజయవాడ ధర్నా చౌక్‌లో 30గం॥ల నిరసన దీక్షలను విజయవంతం చేయాలని గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ కార్యాలయంలో 30గం॥ల నిరసన దీక్షల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర భవిత కోసం సిపిఐ చేస్తున్న పోరాటలకు ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలన్నారు. 440 మండలలో కరువు తాడవిస్తుంటే ప్రభుత్వం కేవలం 103 మండలాలను కరువు మండడాలలుగా ప్రకటించడం దారుణమాన్నరు. ప్రభుత్వం వెంటనే సమగ్ర సర్వేను నిర్వహించి కరువు నివారణ సహాయక చర్యలు చెప్పాటలన్నారు. ఈ కార్యాక్రమంలో నియోజవర్గ సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, రైతు నాయకుడు గూడిపూడి బాబురావు, ఏఐటియుసి నాయకులు దుంపల వెంకటనరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన విద్యాలయ విద్యార్థిని కారుణ్యశ్రీ



గుడివాడ : రోలర్ స్కేటింగ్ రాష్ట్ర స్థాయి పోటిలలో గతంలో బంగారు, రజత పథకాలు సాధించి, జాతీయస్థాయి పోటిలకు విద్యాల విద్యార్థి కాకి కారుణ్యశ్రీ ఎంపికైనట్లు విద్యాలయ సంస్థల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలిపారు. శనివారం స్థానిక విద్యాలయ పబ్లిక్ స్కూల్‌లో జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ ఎంపికైన విద్యార్థి కాకి కారుణ్యశ్రీని అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా విజయభాస్కర్ మాట్లాడుతూ 4వ తరగతి విద్యాలయ విద్యార్థిని కాకి కారుణ్యశ్రీ ఇటీవల విజయవాడలో జరిగిన ఎంపికలో పాల్గొని, డిసెంబర్ 11వ తేదీ నుంచి పంజాబ్ రాష్ట్రం చండీఘర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరుపున ఎంపిక అవడం మన అదృష్టమన్నారు. కారుణ్యశ్రీ మరిన్ని పథకాలు సాధించి ఉన్నత పదవులు అదురోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో ముస్లిం సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఎంఐఎం పార్టీ డిమాండ్




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లో ముస్లిం సమస్యలు,, హాస్టల్ కాలేజీలు, స్కూల్ భవనాలు, మరియు, ఆటో నగర్, జామియా మజీద్ లాంటి పనులను వెంటనే పూర్తి చేయాలనీ కోరుతూ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన మరియు సిబ్బంది కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది,,ఈ సందర్భంగా, ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి మాట్లాడుతూ నరసరావుపేట మండలం పెద్ద తురక పాలెం గ్రామము లో సుమారు 20, కోట్ల రూపాయలతో గత ప్రభుత్వం ముస్లింల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని, ఇంగ్లిష్ మీడియం స్కూల్ కాలేజీ హాస్టల్, సౌకర్యం కలిపిస్తూ 2018, లో పనులు ప్రారంభించి 2019, సగం పూర్తి చేసింది ఆతరువాత ప్రభుత్వం మారిపోయింది అప్పటినుండి ఇప్పటి వరకు అటు వైపు, అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ చుసిన పాపాన పోలేదు, అలాగే మూలకలూరు వద్ద గత ప్రభుత్వం, ముస్లిం బాలబాలికల, కోసం హాస్టల్ సౌకర్యం కల్పిస్తూ 2019, లో పూర్తి చేస్తే ముస్లిం ల పక్షపాతి అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఎందుకు, సిబ్బంది ని ఈ నాలుగున్నర సంవత్సరల కాలంలో నియమించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు . ములుకలూరు గ్రామం లో ఐటిఐ కాలేజీ భవనాలు పూర్తి అయి సంవత్సరలు గడ్డుస్తున్న ఎందుకు ప్రారంభం చేయలేదు అని తెలిపారు. ముస్లిం కార్మికులు ఎక్కువ గా పని చేసే ఆటో కార్మికుల కోసం స్వయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆటో నగర్ త్వరలో ఏర్పాటు చేస్తాము అని చెప్పి సంవత్సరలు గడుస్తున్నా స్పందన ఎక్కడ వుంది,, వరవకట్ట వద్ద వున్న జామియా మజీద్ పురానిర్మాణం ఎందుకు ఆగింది, సదభవన భవన్ నిర్మాణం ఎందుకు ఆపినారు అని ఆవేదన వ్యక్తపరిచిన్నారు ఇదేనా ముస్లిం లపై మీరు చూపిస్తున్న ప్రేమ, ఇదేనా ముస్లిం లపై మీకు వున్న గౌరవం, అని ఆవేదన తెలిపారు, పైన పేరుకున్న పనులను వెంటనే ప్రారంభం చేసి పూర్తి చేయాలని అటు అధికారులను మరియు ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు లేనిపక్షం లో అమర నిరాహార దీక్ష కు త్వరలో కూర్చుంటాను అని మస్తాన్ వలి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం ఐ ఎం పార్టీ నాయకులు, దరియా వలి మౌలాలి కరీముల్లా, ఎం సి పి ఐ యు పార్టీ నాయకులు రెడ్ బాషా , పిడిఎఫ్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, నల్లపాటి రామారావు, రామకృష్ణ బీసీ నాయకులు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో ఆర్య వైశ్యులు భాగస్వామ్యం కావాలి




పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 18( ప్రజా పాలన ప్రతినిధి.): సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగస్వామ్యం కావాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా??గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అన్నీ తరగతులకు లబ్ది చేకూరేలా సుపరిపాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో ఆర్య, వైశ్యులు రాజకీయంగా రాణించాలనేది సిఎం జగన్ సంకల్పమని, అందుకు అనుగుణంగానే వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్య వైశ్యులకు ప్రత్యేక గుర్తింపు దక్కిందని గుర్తు చేశారు. గతంలో వెల్లంపల్లి శ్రీనివాసరావుకు మంత్రి పదవి, ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ గా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి ఇచ్చిన గౌరవంగా పేర్కొన్నారు. వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్యులు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోగలుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి వెంకట కోటేశ్వరావు , కేపీ రంగారావు , వురా భాస్కర్ రావు , మాజేటి సాంబశివరావు, మిట్టపల్లి రమేష్ , నిడమనూరు సురేంద్ర , కేకే , %జంజూ% సాంబ , కొత్తూరు కిషోర్ , దివ్వల రామకృష్ణ, గాదంశెట్టి రామకృష్ణ , జ్ఞానేశ్వర్ రావు తదితరులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, వివిధ వ్యాపార సంస్థ యజమానులు, వివిధ ఆర్యవైశ్య సంఘాలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు నికరజలాల సాధనకై జరుగుతున్న నిరసన దీక్షలను జయప్రదం చేయండి




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 20, 21న విజయవాడలో కృష్ణా జలాల పునః పంపిణీలో రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ 30 గంటల దీక్షలకు ప్రజలు విరివిగా హాజరుకావాలని సిపిఐ బద్వేల్ మండల కార్యదర్శి తెలిపారు. శనివారం బద్వేల్ మండలం రూరల్ ప్రాంతంలోని తిమ్మరాజు పల్లెలో గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేలు మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే తన తండ్రి ఆశయాలైన నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రత్యేకంగా సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని నమ్మ పలికి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు, పంట కాలవలు పూర్తి చేయలేకపోయారన్నారు. నీటి ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పల్లెత్తు మాట మాట్లాడకపోవడం దౌర్భాగ్యం అని వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదు కాక 448 మండలాలలో కరువు విలయతాండవం చేస్తున్నదని భూగర్భజలాల గణనీయంగా పడిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నికర జలాలు కలిగిన కేసి కెనాల్ ఆయకట్టు స్థిరీకరణ కోసం ఉద్దేశించిన రాజోలు రిజర్వాయర్ అటకెక్కిందన్నారు జిల్లాలో అనేక సమస్యలు వెంటాడుతున్న ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పక్కకు నెట్టి వారి సొంత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని వారు వాపోయారు పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు, పంట కాలువల నిర్మాణానికి త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. నిధులు నికరజలాల సాధనకై జరుగుతున్న 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నాయకులు ఓబయ్య రఘు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ముదునూరి



నరసాపురం, నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం కొప్పర్రు బద్దవారి పేటకు చెందిన బద్ద పిచ్చయ్య, రత్న కుమారిల నాలుగు సంవత్సరాల వయసున్న కుమారుడు బద్ద అయ్యానా కొంతకాలం నుండి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాదులోని రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ బాలుని వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన లక్ష రూపాయల చెక్కును శనివారం స్థానిక చీఫ్ విప్ క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలునికి మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అంద జేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జాన్ కెనడి, దొంగ మురళి, బద్ధ విజయరాజు, బద్ద విజయ్ బాబు ,రావి బ్రహ్మాజీ, చొప్పల సూర్యప్రకాష్, పోతుల చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# బటన్ ప్రభుత్వం నుండి ప్రజలకు విముక్తి కావాలి: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : మన దేశానికి బ్రిటన్ నుండి స్వాతంత్రం సాధించినట్టే, బటన్ నొక్కుడు ప్రభుత్వం నుండి మన రాష్ట్రనికి విముక్తి కాలగాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని వలివర్తిపాడు వెళ్ళే రాహదారి వద్ద గుంతల ఆంధ్రప్రదేశకు దారేది అనే జనసేన, టిడిపిల ఉమ్మడి సారధ్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా జనసేన నాయకులు మజ్జి శ్రీనివాసరావు, సాయిన రాజేషలతో కలసి మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరావు మాట్లాడుతూ 2015లో స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని ఇదే రోడ్డుకోసం ధర్నా చేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి మంత్రి, పదవిని పొంది కూడ ఈ రోడ్డును వెయలేదన్నారు. అధికారంలోకి విచ్చన కొడాలి 5వేల కోట్లు ప్రజాధానాన్ని లూటి చేశాడని విమర్శించారు. గుడివాడ నుండి కంకిపాడు వెళ్లే రోడ్లులో ఇప్పటికి యాక్సి డెంట్‌ల వల్ల 15 మంది చనిపోవడం జరిగిందన్నారు. ప్రజలను మోసం చేసేందుకు జగన్ సర్కార్ వచ్చే ఎన్నికల్లో ప్రజలు సత్తా ఏమిటి చూపిస్తారని హెచ్చారించారు. ఈ కార్యాక్రమంలో టిడిపి పట్టణ, రూరల్ మండలం అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, సర్పంచ్ కకారల సురేష్, జనసేన, టిడిపి నాయకలు పోలాసి ఉమా, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, కొల్లి రమ్య, పొట్లూరి రమాదేవి, ఇమ్మడిశెట్టి భాను, రేమల్లి రజనీకాంత్, అర్నేపల్లి పాండు, షేక్ జానీషరీఫ్, సర్కార్, సమ్మెట బ్రహాజీ, తదితరులు పాల్గొన్నారు.

# మన టీమిండియాకు విద్యాలయ విద్యార్థుల ఆల్ ది బెస్ట్

## టీమిండియా క్రికెట్ వరల్డ్ కప్ గెలుస్తుందంటూ నినాదాలు




గుడివాడ : మూడొవసారి ఇండియా వరల్డ్ కప్ గెలవాలని ఆకాంక్షిస్తూ చిన్నారులు ఇండియన్ క్రికెట్ టీంకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. శనివారం స్థానిక విద్యాలయ స్కూల్ విద్యార్థులు రేపు అహ్మదాబాద్‌లో జరగనున్న వరల్డ్ కప్పు ఫైనల్లో ఆస్ట్రేలియాపై టీమిండియా ఘన విజయం సాధించాలని కోరుతూ జీతేగా జీతేగా ఇండియా జీతేగా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ వరల్డ్ కప్పులో ఆడిన 10 మ్యాచులు ఘనవిజయం సాధించిన భారత్ జట్టు ఫైనల్లో కూడా అదే ప్రదర్శన కనబరిచి తప్పకుండా కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షను నెరవేరుస్తుందని, విద్యాలయ స్కూల్ కరస్పాండెంట్ బొప్పన విజయభాస్కర్ ఆకాంక్షించారు. రెపరెపలాడుతున్న ఇండియన్ ఫ్లాగ్ పట్టుకొని ఆల్ ది బెస్ట్ టీమిండియా అంటూ చిన్నారులు నినాదాలు చేశారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

## - టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సాయి



గుడివాడ : విద్యార్థులకు అందించవలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని వెనిగండ్ల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా, విద్యాసంవత్సరం పూర్తిచేసుకున్నవారికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. కొత్తగా విద్యార్థి, తల్లి జాయింట్ అక్కౌంటు మెలికతో, ఫీజులు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, ప్రచారం చేసుకోవడం తప్పు చేసింది ఏమిలేదన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్, పాత బకాయిలు,చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేంద్ర, సురేంద్ర, సూరిబాబు, అనంత్, పాపారావు, వంశీ, ఇషాక్, సాయి, శ్రీరామ్, నితిష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని నెహ్రూ నగర్ లో వేంచేసి యున్న శ్రీ వెంకటే శ్వర స్వామి దేవాలయంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యేని వేదమంత్రోచ్ఛరణతో ఆశీర్వదించిన ఆలయ పండితులు, స్వామివారి తీర్థ ప్రసాదాలు చేశారు. అ నంతరంఅయనని ఆలయ కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తది తరులు పాల్గొన్నారు

## ఆడుదాం ఆంధ్రా ను విజయవంతం చేయాలి: ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి



కారంపూడి...నవంబర్18...ప్రజాపాలన... ప్రతినిధి :ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మండలం లోని అన్ని గ్రామాల సచివాలయ ఉద్యోగులు మరియు మండల వ్యాయమ ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ ల తో జరిగిన సమావేశం లో "ఆడుదాం ఆంధ్రా" ప్రోగ్రామ్ గుర్చి చర్చించారు. సచివాలయ పరిధిలో "ఆడుదాం ఆంధ్రా " ప్రోగ్రామ్ కు సంబంధించి 15 సం నిండిన వారు ఎవరైనా ఆటల్లో పాల్గొనవచ్చును. (ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది మినహాయించి)ఆటల వివరాలు కబడ్డీ, ఖోఖో, బ్యాట్మింటన్, వాలీబాల్, క్రికెట్‌పోటీలు నిర్వహించుచున్నారు. విల్లేజ్ లెవెల్ లో డిసెంబరు 15 నుండి 20 వరకు మండల లెవెల్ పోటీలు డిసెంబరు 21 నుండి జనవరి 4 వరకు నియోజకవర్గ పరిధిలో జనవరి 5 నుండి జనవరి 10 వరకు డిస్ట్రిక్ట్ లెవెల్ జనవరి 11 నుండి జనవరి 21 వరకు స్టేట్ లెవెల్ జనవరి 22 నుండి 26 వరకు జరుగును. కబడ్డీ 1 జట్టుకు 12 మంది ఖోఖో 1 జట్టు కు 16 మంది క్రికెట్ 1 జట్టుకు 16 మంది వాలీబాల్ 1 జట్టుకు 12 మంది బ్యాట్మింటన్ 1 జట్టుకు ఇద్దరు గా ఏర్పడి సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను. నియోజకవర్గ స్థాయి నుండి గెలిచిన వారికి బాహుమానాలు కలవు అని పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మరియుమండల క్రీడా కో ఆర్డినేటర్ %దీ%. స్వర్ణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో EOPR&DP.V.. సత్య ప్రసాద్ , MEO-1K. కాంతారావు , కారంపూడి మండల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రత్తయ్య మండల సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీ లు, మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలవరం కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేటలోని గుర్రప్పాలెం రోడ్డులోని పోలవరం కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు శనివారం గుర్తించారు. కాలువ నీటిపై మృతదేహం తేలుతూ ముందుకు వెళ్తున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై జగ్గంపేట సీఐ లక్ష్మణరావు సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించారి. విచారణ చేపట్టారు. మృతదేహాన్ని కాలవలోంచి బయటకు తీశారు. అయితే మృతదేహం వద్ద ఏ విధమైన ఆధారాలు లభించకపోవడంతో ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు... గుర్తించిన వారు జగ్గంపేట పోలీసులను సంప్రదించాలని సిఐ లక్ష్మణరావు తెలిపారు.

## అన్నదానానికి వంద క్వింటాళ్ల బియ్యం అందించిన గ్రంధి



భీమవరం, నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :కార్తీకమాసం శివునికి, అన్నపూర్ణ అమ్మవారికి ఇష్టమైన మాసమని ఈమాసంలో తన మొక్కు తీర్చుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక గునిపూడి పంచారామ క్షేత్రంలోని అన్నపూర్ణమ్మ అమ్మవారికి మొక్కుబడిలో భాగంగా 100 క్వింటాళ్ల సోనా మైసూర్ బియ్యాన్ని శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2004 నుండి 2009 వరకు మొదటిసారి ఎమ్మెల్యేగా పనిచేసిన తరువాత ప్రభుత్వం తనకు ఇచ్చే పెన్షన్ లక్ష రూపాయలకు తోడుగా తమ కుటుంబ సభ్యులు మరొక లక్ష వేసుకుని అన్నపూర్ణమ్మ దేవికి ప్రతి ఏటా బియ్యం రూపంలో మొక్కుబడి చెల్లించు కోవడానికి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. నేడు ఆ మహాదేవుని ఆశీస్సులతో కార్తీకమాసం నెలరోజుల పాటు భక్తులకు నిత్య అన్నదానం చేయాలని దీని కొరకు 100 క్వింటాళ్ల బియ్యాన్ని ముందుగా అందజేస్తున్నామని అవసరం మేరకు ఇంకా బియ్యం అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్వామి వారి మహా నివేదనకు కూడా బియ్యం ఇస్తామని ఆయన తెలిపారు. కార్తీకమాసంలో శివయ్య అనుగ్రహం ఒక వరమని ప్రసాదం మహా నైవేద్యమని అన్నారు. కార్తీకమాసంలో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రంధి రవితేజ, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఆలయ ఈవో డి రామకృష్ణంరాజు పాలకవర్గ సభ్యులు నాచు శ్రీవల్లి, చెల్లబోయిన సూర్యప్రకాష్, కూర్మ దాసు సత్య శ్రీనివాస్, నల్లం రఘు, కోయ తాతాజీ, లక్కు త్రిమూర్తులు, కోడే యుగంధర్, నల్లం రాంబాబు, నందమూరి ఆంజనేయులు, మానేపల్లి నాగన్నబాబు, కొట్టి కుటుంబరావు, మద్దాల సత్యనారాయణ, మాదాసు రంగబాబు, చెల్లంకి గిరి, నాగిడి నారాయణస్వామి, కోమటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు: బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్..




ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్.. :మాధక ద్రవ్యాల మత్తులో పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బద్వేల్ అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రచురించిన డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై అవగాహన పోస్టర్ ను శనివారం బద్వేల్ అర్బన్ సిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డ్రగ్స్ మాదకద్రవ్యాలను నిరోధించడానికి ప్రత్యేక కేంద్రకరణతో పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు మాదకద్రవ్యాల మత్తులో చెడు వ్యాసాలకు బానిసలుగా మారుతున్న యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు డివైఎఫ్ఐ యువజన సంఘం అవగాహన సదస్సుల కార్యక్రమాలను నిర్వహించడం మంచి పరిణామం అన్నారు పోలీస్ డిపార్ట్మెంట్ కూడా ఇటువంటి కార్యక్రమాలకు సహకరిస్తుందని చెప్పారు మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నా బాధ్యత గల పౌరుడిగా తమ దృష్టికి తెస్తే వాటిని హరి కడతామని వారు చెప్పారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మాట్లాడుతూ...... రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో చాప కింద నీరు లాగా డ్రగ్స్ మాదక ద్రవ్యాలు మద్యాన్ని యువత నిత్యం చేస్తున్నారని వారు చెప్పారు వీరిలో అత్యధిక మంది యువత విద్యార్థులు ఉండటం ఆందోళనకరమైన విషయమని వారు తెలిపారు ఇటువంటి విషయాలపై విద్యార్థుల యువత తల్లిదండ్రులు పోలీస్ డిపార్ట్మెంట్ వారు లోతుగా పరిశీలన చేయాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో గంజాయి వంటి వాటికి కూడా యువత బానిసలు అవుతున్నారు అని వారన్నారు విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు పాల్పడుతూ వారు భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, కిరణ్, పాల్గొన్నారు

## సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి

**నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**
**నరసరావుపేట నియోజకవర్గం ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి.) ఈ నెల 20వ తేదీన అనగా సోమవారం నరసరావుపేట నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని శాననసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక సాధికార యాత్ర ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 4:00 గంటలకు నరసరావుపేటలో జరగనున్న నేపథ్యంలో నరసరావుపేట నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తమ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకే సామాజిక సాధికార యాత్ర అని చెప్పారు. పట్టణంలో మరియు ప్రతి గ్రామం నుంచి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నరసరావుపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 4:00 గంటలకు ఎస్ ఆర్ కే టి కాలనీ నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు సామాన్య ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతారన్నారు. సాయంత్రం 6:00 గంటలకు పల్నాడు బస్టాండ్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభలో జగనన్న ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చేసిన మంచిని వివరిస్తారన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది పేరుతో నిరసన.. జనసేన ప్రదర్శన



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి : గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించిన నరసరావుపేట జనసేన పార్టీ. నరసరావుపేట నియోజగకవర్గ లోని జనసేన పార్టీ ఇంచార్జి . సయ్యద్ జిలాని మరియు టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు ఆదేశానుసారం జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు , వీరమహిళలు మరియు టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గున్నారు. గుంతల ఆంద్రప్రదేశ్ కు దారేది పేరుతో నిరసన ప్రదర్శన. జొన్నలగడ్డ,ఇస్సపాలెం వద్ద రోడ్డుపై ఇరుపార్టీ శ్రేణుల నిరసనలి. వాహనాలు కింద పడేసి, సీఎం డౌన్ డౌన్ అంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం నరసరావుపేట మరియు సత్తెనపల్లి నుంచి గుంటూరు వెళ్లు బైపాస్ రోడ్ లో కార్యక్రమం నిర్వహించటం నిర్వహించారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు జివిఎస్ ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మున్నా న్ షరీఫ్ , జనసేన పార్టీ నర్సరావుపేట నియోజకవర్గం వీర మహిళా మిర్యాల సుబ్బమ్మమాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంలో రోడ్లు కూడా మిగిలిన పరిస్థితిలో ఉన్నారని ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు జి. వీ.యస్ ప్రసాద్ , జిల్లా కార్యదర్శిలు దుర్గా కుమారి, బెల్లంకొండ ఈశ్వర్ , అదేపల్లి ఆనంద్ , నరసరావుపేట అధికార ప్రతినిధి అదృఫ్ , గుప్త శ్రీకాంత్ , ఆర్కే యాదవ్ , సీనియర్ నాయకులు నక్క గురునాధ్ గోషు, వంశి బెల్లంకొండ అనిల్ , దినేష్ , టి . శ్రీను , ఆళ్ల శ్రీను ఏ . హనుమంతరావు , యనమల కొండలు , మేడిశెట్టి రామారావు , బాషా , ఖాజా , విష్ణు , సైదా నాగులమీర , కిష్టంశెట్టి సిద్ధయ్య , నాగభూషణ్ జి .శివ వెంకట సుబమ్మ , మరియు వీర మహిళలు తదితరులు పాల్గున్నారు..

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై ఆర్బికే సిబ్బందికి శిక్షణ



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ :- దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి డి పాపకుమారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆర్ బి కే సిబ్బంది అందరికీ క్రాప్ కటింగ్ ఎక్స్పెరివెంట్స్ మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంట కోత ప్రయోగాలను సీసీఈ యాప్ లో నమోదు చేయాలని, అదేవిధంగా ఫిజికల్ గా ఫార్మ్స్ కూడా ఫిల్ చేయాలని డివైఎస్ఓ షేక్ ఆయూబ్ సూచించారు. రైతు భరోసా కేంద్రం సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి పాప కుమారి,డివైఎస్ఓ షేక్ ఆయూబ్, ఏయస్ఓ సుహర్సన్, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించిన గ్రంధి



భీమవరం, నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :హిందూ ధర్మప్రచార వారోత్సవాలలో నిర్వహిస్తున్న భద్రాద్రి రామయ్య రథయాత్రలో భాగంగా స్థానిక జెపి రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్వామివారికి పట్టు వస్త్రాలను అందించారు. భద్రాచలం ఆలయ ఈవో అనుపోజుల రమాదేవి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసుకు స్వాగతం పలికి శేషావస్త్రాన్ని కప్పారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఆలయ ఈవో రుద్రరాజు గంగాశ్రీదేవీ, చైర్మన్ మంతెన రామ్ కుమార్ వర్మ, పాలకవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, లక్ష్మీపతిరాజు ,శ్రీనివాసరాజు ,స్వామి, సాయిబాబు, నాయకులు మానేపల్లి నాగన్న బాబు, రేవూరి గోగురాజు, కొప్పర్తి వీర రాఘవులు, ఏఎస్ రాజు, తిరుమాని ధనుంజయ, కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెవిటికల్లు మున్నలూరు మార్గంలో నిరసన కార్యక్రమం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




కంచికచర్ల నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణలో గుంతల ఆంధ్రప్రదేశ్ కి దారేది కార్యక్రమములో భాగం గా స్థానికులు,జనసేన తెదేపా నేతలు మరియు ని యోజకవర్గ జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి ర మాదేవితో కలిసి చెవిటికల్లు మున్నలూరు గ్రామం ర హదారిలో గుంతలను మాజీ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్య పరిశీలించి జీఎస్పి డస్ట్ తో గుంతలను పూడ్చి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ధననీ యంగా మారిందని ప్రయాణం చేయాలంటే ప్రజలు ఇ బ్బంది పడేలా తయారయ్యాయని ఆమె ఆరోపించా రుఈ రోడ్డు చూస్తుంటే నిలువెత్తు గుంతలు కనిపిస్తు న్నాయి మరోపక్క మేము ఇక్కడ నిల్చున్న అరగంట లోనే ఈ రోడ్డులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 25 లారీలు వెళ్లాయన్నారుకేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 7000 కోట్లు దుర్వినియోగం చేశాడు ఒకపక్క మా దగ్గర నుండి పన్నులు వసూలు చేస్తున్నారన్నారుఇప్పటి కై నా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ రోడ్లు బాగు చేయాలి గుంటలన్నీ పుడ్చాలి లేదంటే రాబోయే రోజుల్లో తెలు గుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ పోరా టాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు ప్రజ లు తదితరులు పాల్గొన్నారు

## మొద్దు నిద్రపోతున్న జగన్మోహన్ రెడ్డి: మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



పెనుగంచిప్రోలు నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి :తెలుగుదేశం పార్టీ జనసేన సంయుక్తంగా పెనుగంచి ప్రోలు మండలం పెనుగంచిపోలు గ్రామం నుండి రేకు లగడ్డ వరకు గుంతలు పడిన రోడ్డును మాజీఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పరిశీలించారుఈ సం దర్భంలో తాతయ్య మాట్లాడుతూనాగరికతకు చి హ్నాలు రోడ్ల రూపురేఖలను బట్టి ఆయా ప్రాంతాల అ భివృద్ధిని అంచనా వేయవచ్చు అన్నారు. పరిశ్రమలు రావాలన్నా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలన్నా ర హదారులు కీలకం కానీ మన రాష్ట్రంలో రోడ్లు అస్తవ్య స్తమై దాదాపు ధ్వంసమయ్యాయి అన్నారు. కొన్నిరో డ్ల ఆనవాళ్లు కూడా కనిపించడం లేదన్నారు. సకాలం లో మరమ్మత్తులు చేయకపోవడంతో అడుగుకో గుం ట చొప్పున రెండు నుంచి నాలుగు అడుగుల లోతు కు గోతులుగా మారాయి అన్నారు. రాష్ట్రంలో రోడ్లన్నీ నరక కూపాలుగా మారిపోయాయి అన్నారు. రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలు అరచే తుల్లో పెట్టుకొని ప్రయాణించవలసి వచ్చిందన్నారు. ఈ మార్గమధ్యంలో చాలా యాక్సిడెంట్లు ప్రాణాలు కో ల్పోయి వికలాంగుల అయిన సందర్భాలు కూడా ఉ న్నాయన్నారుతెలుగుదేశం పార్టీ జనసేన ఆధ్వర్యం లో ప్రతి గ్రామాన ఇదేవిధంగా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వారి బుద్ధి మార్చుకొని ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య,జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి,కర్ల వెంకటనా రాయణ,జిల్లేపల్లి సుధీర్ బాబు, గజ్జి కృష్ణమూర్తి, చుం చు రమేష్, నంబూరి శ్రీనివాసరావు, నల్లపునేని కొం డ,ఈమని కిషోర్, తదితరులు పాల్గొన్నారు



## సలార్" లీక్స్ విషయంలో స్ట్రిక్ట్ వార్నింగ్స్..!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ "సలార్" పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రతి రోజు కూడా ఏదొక కారణంతో అయితే వినిపిస్తుంది. అయితే గత కొన్నాళ్ల నుంచి ఈ సినిమా విషయంలో పలు లీక్ లు మేకర్స్ కి ఇబ్బంది కలిగించాయి.ఏదొక కంటెంట్ సోషల్ మీడియాలో లీక్ అవ్వడం వైరల్ అవ్వడం జరిగిపోయేది. అయితే ఇప్పుడు ఈ లీక్స్ విషయంలో వాటిని స్ప్రెడ్ చేస్తున్నా వారికి మేకర్స్ షాక్ ఇచ్చారు. తమ కంటెంట్ ని సోషల్ మీడియాలో స్ప్రెడ్ చేసిన ఓ ఇద్దరిని అయితే సైబర్ క్రైమ్ వారు అరెస్ట్ చేసినట్టుగా తెలుస్తోంది.దీనితో ఇక నుంచి ఎవరైనా సలార్ విషయంలో ఇలా చేస్తే వారికి కూడా ఇబ్బందులు తప్పవని కన్ఫర్మ్ చేశారు. మరి కొందరు అత్యుత్సాహకులు సోషల్ మీడియాలో విజ్ఞాన ప్రదర్శనలు చేస్తే వారికీ ఇబ్బందులు ఎదురవ్వడం తప్పదని చెప్పాలి.

## మంగళవారంతో మళ్లీ వార్తల్లో అతడు..!



పాయల్ రాజ్ పూత్ ప్రధాన పాత్రలో అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొంది తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన మంగళవారం సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. చాలా రివ్యూల్లో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతం అంటూ పేర్కొన్నారు. దాంతో మంగళవారం సినిమా యొక్క సంగీత దర్శకుడు ఎవరు అంటూ ఇప్పుడు సోషల్ మీడియాతో పాటు మీడియా సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. పలు సన్నివేశాల్లో ఇతగాడి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉండటంతో సినిమా కి పాజిటివ్ టాక్ రావడం లో కీలక పాత్ర పోషించింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఇప్పుడు అజనీష్ లోక్‌నాథ్ మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ గా మారిపోయాడు. దీపావళికి మరో 'లక్ష్మి' బాంబ్ పేల్చింది ఈ సినిమాకు ముందు అజనీష్ కాంతార మరియు విరూపాక్ష సినిమాలకు నేపథ్య సంగీతాన్ని అందించాడు. ఆ సినిమాల విజయం లో కూడా ఇతని బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా కీలకం అనడంలో సందేహం లేదు. కన్నడం లో చాలా సినిమాలకు సంగీతాన్ని అందించినప్పటికి హర్రర్ సినిమాలతోనే ఇతడికి మంచి పేరు లభించింది. అందుకే ఏ దర్శకుడు లేదా నిర్మాత హర్రర్ కాన్సెప్ట్ లేదా స్పెషల్ కాన్సెప్ట్ తో సినిమాను అనుకుంటున్నారు అంటే కచ్చితంగా సంగీత దర్శకుడిగా అజనీష్ లోక్‌నాథ్ కావాలని కోరుకుంటున్నారు. థ్రిల్లర్ సినిమాల్లో ఇతగాడి నేపథ్య సంగీతం ప్రేక్షకులను కుర్చీల అంచుల్లో కూర్చునేలా చేస్తుంది అనడంలో సందేహం లేదు. కాంతార మరియు విరూపాక్ష సమయంలో నేపథ్య సంగీతం గురించి ప్రముఖంగా చర్చ జరిగింది.

ఇప్పుడు మంగళవారం సినిమాలోని నేపథ్య సంగీతం చాలా బాగా రావడంతో మరోసారి ఈ సంగీత దర్శకుడి పేరు సోషల్ మీడియాతో పాటు అన్ని చోట్ల కూడా మారుమ్రోగుతోంది

## కమల్ క్రేజీ థ్రిల్లర్ రీరిలీజ్ కి డేట్ ఫిక్స్..!



యూనివర్సల్ హీరో కమల్ హాసన్ హీరోగా ఇప్పుడు దర్శకుడు శంకర్ తో భారీ చిత్రం "ఇండియన్" సీక్వెల్స్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాలతో పాటుగా కమల్ నుంచి కొన్ని క్లాసిక్ చిత్రాలు కూడా రీ రిలీజ్ కి వస్తున్నాయి. ఇక వాటిలో రీసెంట్ గా మంచి బజ్ సెట్ చేసుకున్న సాలిడ్ థ్రిల్లర్ "ఆళవందాన్"(అభయ్). మరి ఈ చిత్రం తమిళ వెర్షన్ ని అయితే రీ రిలీజ్ కి సెట్ చేయగా ఈ సినిమాని ఏకంగా 1000 స్క్రీన్స్ లో రీ రిలీజ్ కి ప్లాన్ చేశారు. అయితే ఇప్పుడు ఈ సినిమా డేట్ అయితే వచ్చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 8న రిలీజ్ చేస్తున్నట్టుగా నిర్మాత కలైపులి తాను కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న వారికి గుడ్ న్యూస్ దక్కింది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి కమల్ హాసన్ కథ అందించగా రవీనా టాండన్ హీరోయిన్ గా నటించింది. అలాగే శంకర్ ఈషాన్ లాయ్ లు సంగీతం అందించారు.

## దమ్ మసాలా' విషయంలో మహేష్ ఫ్యాన్స్ టెన్షన్




సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న గుంటూరు కారం సినిమా సంక్రాంతికి రాబోతుంది. పాటలు మినహా షూటింగ్ అంతా కూడా పూర్తి అయింది అంటూ యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. ప్రస్తుతం దమ్ మసాలా సినిమాకు సంబంధించిన షూటింగ్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. దమ్ మసాలా పాట ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమాలో మహేష్ బాబు పాత్ర ను ఆవిష్కరిస్తూ వచ్చిన ఈ పాట కి మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో దమ్ మసాలా పాట సినిమాలో ఎలా ఉంటుందో అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దమ్ మసాలా పాటను కొందరు సినిమాలో బ్యాక్ గ్రౌండ్ లోనే వినాలి అని కోరుకుంటున్నారు. దీపావళికి మరో 'లక్ష్మి' బాంబ్ పేల్చింది ఈ మధ్య కాలంలో టైటిల్ సాంగ్స్ ను ముఖ్యంగా ఇలాంటి మాస్ బీట్ హీరో బిల్డప్ పాటలను బ్యాక్ గ్రౌండ్ లో వింటేనే బాగుంటున్నాయి. డాన్స్ తో ఇలాంటి పాటలను చూస్తే ఎబ్బెట్టుగా ఉంటున్నాయి అంటూ కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. త్రివిక్రమ్ ఈ పాటను ఎలా రూపొందిస్తాడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెగ్యులర్ పాటల మాదిరిగా ఈ పాటను స్క్రీన్ పై చూడాలని చాలా మంది మహేష్ బాబు ఫ్యాన్స్ కోరుకోవడం లేదు. కాని త్రివిక్రమ్ మాత్రం పెద్ద ఎత్తున డాన్సర్స్ తో మాస్ యాంగిల్ లో ప్రత్యేకంగా వేసిన సెట్ లో ఈ పాట చిత్రీకరణ కోసం ఏర్పాట్లు చేస్తున్నాడట. మరి ఎంత వరకు పాట ఆకట్టుకుంటుందో చూడాలి. బ్యాక్ గ్రౌండ్ లోనే పాట వస్తే బాగుంటుంది కదా అంటున్నారు. గుంటూరు కారం సినిమా లో మహేష్ బాబుకు జోడీగా శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇక ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కీలక పాత్రలో కనిపించబోతుంది. అతడు మరియు ఖలేజా కాంబినేషన్ లో రాబోతున్న సినిమా అవ్వడంతో భారీ ఎత్తున ప్రీ రిలీజ్ బిజినెస్ జరుగుతుంది.

## త్రివిక్రమ్ డైరెక్షన్ లో ప్రభాస్ మూవీ?



రెబల్ స్టార్ ప్రభాస్ వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ సలార్ డిసెంబర్ 22 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కి రెడీ అయిపోయింది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం తో పాటుగా, కల్కి 2898%ూణ%, డైరెక్టర్ మారుతి లతో పాటుగా కొన్ని సినిమాలు లైన్ లో ఉన్నాయి.అయితే డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ప్రభాస్ ఒక సినిమా చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ మరియు త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఒక ఫ్యామిలి ఎంటర్ టైనర్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థలు అయిన యూవీ క్రియేషన్స్ మరియు హారిక అండ్ హాసిని క్రియేషన్స్ లపై ఈ సినిమా నిర్మాణం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ సినిమా కి సంబందించిన చర్చలు జరుగుతున్నట్లు సమాచారం

## యానిమల్' ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్ ?




సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రణబీర్ కపూర్, రష్మిక మందన్న హీరో హీరోయిన్స్ గా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ యానిమల్. లవ్, యక్షన్, ఎమోషనల్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీని సినీ వన్ స్టూడియోస్, టి సిరీస్ ఫిలిమ్స్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి.ఇప్పటికే టీజర్, సాంగ్స్ తో అందరినీ ఆకట్టుకున్న ఈ పాన్ ఇండియన్ మూవీ నుండి థియేట్రికల్ ని నవంబర్ 21న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తునట్టు తెలుస్తోంది. దీని పై వారి నుండి అతి త్వరలో అఫీషియల్ అనౌన్స్ మెంట్ కూడా రానుందట. కాగా యానిమల్ మూవీ డిసెంబర్ 1న గ్రాండ్ గా పలు భాషల ఆడియన్స్ ముందుకి రానుంది.

## స్టార్ హీరో ఫస్ట్ వెబ్ సిరీస్ ట్రైలర్ టాక్



హీరోగా తన విలక్షణ నటనతో మెప్పించిన ఆర్య తన ఓటీటీ ఎంట్రీకి సిద్ధం అయ్యాడు. ది విలేజ్ అనే వెబ్ సిరీస్ తో అమెజాన్ ప్రైమ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ది విలేజ్ అనే వెబ్ సిరీస్ తో అమెజాన్ ప్రైమ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. తాజాగా ఈ వెబ్ సిరీస్ యొక్క ట్రైలర్ ను అమెజాన్ విడుదల చేసింది. ట్రైలర్ విడుదల తర్వాత సిరీస్ పై అంచనాలు భారీగా పెరిగాయి. ది విలేజ్ అనే గ్రాఫిక్ నవల ఆధారంగా ఈ వెబ్ సిరీస్ ను రూపొందించారు. మిలింద్ రాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ వెబ్ సిరీస్ కచ్చితంగా హర్రర్ కాన్సెప్ట్ లను ఇష్టపడే వారు ఆధరిస్తారని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. అడవి సమీపంలోని ఒక గ్రామంలో హీరో ఫ్యామిలీ కారులో ప్రయాణిస్తున్న సమయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆ పరిణామాలు ఏంటి.. వాటి నుంచి హీరో ఎలా బయట పడ్డాడు, ఇంతకు ఆ విలేజ్ యొక్క స్పెషలిటీ ఏంటి అనేది ఈ వెబ్ సిరీస్ కథ గా తెలుస్తోంది. ఈ సిరీస్ లో ఆర్య తో పాటు దివ్య పిళ్లై, ఆడుకాలం నరేన్, జార్జ్ మయాన్, పూజా రామచంద్రన్ తో పాటు పలువురు ప్రముఖ తమిళ నటీ నటులు నటించారు. ఈ వెబ్ సిరీస్ ను తమిళ్ తో పాటు తెలుగు ఇతర సౌత్ భాషల్లో మరియు హిందీ లో కూడా స్ట్రీమింగ్ చేయబోతున్నారు. ఒక వైపు హీరోగా నటిస్తూ స్టార్ హీరో ఇమేజ్ ను సొంతం చేసుకున్న ఆర్య మరో వైపు విలన్ వేషాలు వేస్తున్నాడు. ఇదే సమయంలో ఇలా వెబ్ సిరీస్ ల్లో కూడా ఎంట్రీకి సిద్ధం అయ్యాడు.

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.